KSR0203123
ENTERED
E



'జయం' రవి

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
మే 29, 2016

ఎవర్‌లాస్ట్ ఎవరెస్ట్



స్టంట్ హీరోయిన్లు

నేటి తరం బాలీవుడ్ తారలు చేస్తున్న వళ్లు గగుర్పరిచే సాహసాలు చూస్తే డేర్‌డెవిల్స్ అనాల్సిందే. 'ధూమ్ 3', 'ఏక్ తా టైగర్', 'బ్యాంగ్ బ్యాంగ్' సినిమాల్లో కత్రినా కొన్ని స్టంట్లను డూప్ లేకుండా చేసింది. 'బ్యాంగ్ బ్యాంగ్'లో అలా ఆమె చేసిన జెట్‌స్కై స్టంట్స్‌కి ప్రేక్షకులు నోరెళ్లబెట్టారు. 'చాందినీ చౌక్ టు చైనా', 'బాజీరావ్ మస్తానీ' రెండిటిలోను కత్తిపట్టి సత్తా చూపింది దీపిక పదుకోన్. బాజీరావ్ మస్తానీలో దీపిక 20 కేజీల బళ్లేన్ని పట్టి యుద్ధం సన్నివేశాల్లో పాల్గొంది. అందాల తార ఐశ్వర్యరాయ్ 'ధూమ్2', 'జజ్‌బా', 'జోధా-అక్బర్' చిత్రాల్లో కత్తి యుద్ధంలో తఢాకా చూపింది. 'రేస్2'లో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఫెన్సింగ్ ఫైట్‌తో పాటు తాను నటించిన బ్రిటిష్ చిత్రం 'డెఫినిషన్ ఆఫ్ ఫియర్'లో యుద్ధ సన్నివేశాలన్నీ సొంతగా చేసినవే. 'సింగ్ ఈజ్ బ్లింగ్' చిత్రం యావరేజ్ అనిపించుకున్నా ఆ చిత్రంలో అమీ జాక్సన్ చేసిన గుర్రపు స్వారీ ప్రేక్షకులకు గుర్తుండి పోయింది. 'రివాల్వర్ రాణి' చిత్రంలో అద్భుతంగా నటించిన కంగనా రనౌత్ 'క్రిష్3' చిత్రంలో హృతిక్‌తో కలిసి చేసిన స్టంట్స్ అన్నీ డూప్ లేకుండా చేసినవే! 'డాన్', 'మేరీకోమ్' చిత్రాలతో బాలీవుడ్ యాక్షన్ క్వీన్‌గా గుర్తింపు తెచ్చుకున్నప్రియాంక చోప్రా తన యాక్షన్ ప్రీమియర్లలో కూడా అద్భుతమైన స్టంట్లు చేస్తూ ఇతర తారలకి గట్టి పోటీనిస్తోంది. సోనాక్షి సిన్హా 'అకిరా', 'ఫోర్స్2' చిత్రాల కోసం బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుని థ్రిల్ చేసే స్టంట్లకు సిద్ధమౌతోంది. 'ఆషికీ'లో సున్నితంగా కనిపించిన శ్రద్ధా కపూర్ ఒక ప్రముఖ సంస్థ యాడ్ కోసం 34 అంతస్తుల నుంచి రోప్ సాయంతో వేలాడి ఓ స్టంట్ చేసి తనలో ఉన్న డేర్‌డెవిల్ లక్షణాన్ని అందరికీ పరిచయం చేసింది. ఇపుడు థియేట ర్లలో ఆడుతోన్న 'భాగీ'లోను కొన్ని ఉత్కంఠ పోరాట సన్నివేశాల్లో పటిమ చూపింది.


జాక్వెలిన్ ఫెర్నాండెజ్


కత్రినా కైఫ్


దీపిక పదుకోన్


శ్రద్ధా కపూర్


సోనాక్షి సిన్హా

ENTERED
KSR02B123

వ్రూమ్.. వ్రూమ్.. అంటూ కనుచూపు మేరలో దుమ్ము తప్ప ఇంకేవి కనిపించనంత వేగంగా రేస్ ట్రాక్‌లో ఓ కారు దూసుకుపోతోంది. చెకర్డ్ ఫ్లాగ్ దాటాక కారు ఆగితే కెమెరాలన్నీ అటే జూమ్ అయ్యాయి. కార్ నుంచి బయటకు వచ్చిన వ్యక్తి హెల్మెట్ తీస్తూ జుట్టును వదులు చేసుకున్నారు. అభిమానులేమో విజిల్స్, చప్పట్లు, హారన్లతో ప్రాంగణాన్ని దద్దరిల్లిస్తే కొత్తవారు మాత్రం నిశ్శబ్దంగా ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయారు. ఎందుకంటే వారి ఊహల్లో కార్ రేస్ డ్రైవర్ అంటే మేలే. కానీ చూపుకు అందనంత వేగంగా కారును రయ్యిమనిపించింది ఓ మహిళ అంటే నమ్మలేరు కనుక. అలీషా అబ్దుల్లా ఒక్క కార్లే కాదు సూపర్ బైక్ రేసుల్లోనూ దూసుకెళ్తోంది.



స్పీడ్ రేసర్

చెన్నైకి చెందిన అలీషా అబ్దుల్లా చిన్నతనం నుంచే రేస్‌లంటే ముందుండేది. తొమ్మిదో ఏటనే గో కార్టింగ్ రేసుల్లో ట్రాక్‌లో పడింది. రెండేళ్లకే గో కార్టింగ్ మెలికల్ని మెలితిప్పి వదిలింది. రేసింగ్‌లో వేగాన్ని పెంచుకుంటూ పదమూడేళ్ల వయసుకే ఎమ్ఆర్ఎఫ్ జాతీయ గో కార్టింగ్ ఛాంపియన్‌షిప్ సాధించింది. అప్పుడే ఫార్ములా కార్ రేసుల్లో ఓపెన్ విభాగంలో అత్యుత్తమ బిగినర్‌గా అలీషా అవార్డులందుకుంది. అక్కడి నుండి అలీషా తన గమ్యాన్ని ఫార్ములా కార్ రేస్‌ల వైపు మార్చుకుంది. అక్కడ కూడా విజయం అలీషా సొంతమైంది. 2004లో జేకే టైర్స్ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో 5వ స్థానంలో నిలిచి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అమెరికాకు చెందిన పేరొందిన మోటార్ కార్ రేసర్ డానిక పాట్రిక్ ప్రముఖ మోడల్‌గానే కాకుండా, కార్ రేసింగ్ యాడ్స్‌కి ప్రతినిధిగా, మంచి వక్తగా పేరు తెచ్చుకుంది. ఆమే అలీషాకి రోల్ మోడల్. ఆమె రేసింగ్ సూపర్ కార్లతో ఆగలేదు పవర్‌ఫుల్ బైక్‌ల వైపు సాగింది. అలీషా తండ్రి ఆర్ఎ అబ్దుల్లా పేరొందిన బైక్ రేసర్. ఏడు సార్లు నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన తండ్రి అబ్దుల్లాను మించి పేరు గడిస్తోంది అలీషా. బైక్ రేస్‌ల ప్రాక్టీస్‌లకి అలీషా తండ్రే కోచ్‌గా మారి మెళకువలు నేర్పించేవారు. తండ్రి ట్రైనింగ్‌లో 16 ఏళ్లకే 100సిసి బైక్‌పై సరదాగా అబ్బాయిలతో బెట్ కట్టి రేస్‌ని ప్రారంభించిన అలీషా తర్వాత ప్రొఫెషనల్ బైక్ రేసర్‌గా మారి ఎన్నో పతకాలు సాధించింది.

యూ-టర్న్ తీసుకోలేదు

2010లో ఘోరమైన ఒక బైక్ యాక్సిడెంట్‌కి గురైన అలీషా కోలుకోడానికి చాలాకాలం పట్టింది. వెనుకంజ వేయకుండా 2011లో పోలో కప్‌లో భాగమైంది. ఆ కార్ రేస్‌లో పోడియం ఫినిష్ చేసిన తొలి మహిళా రేసర్ కూడా అలీషానే. ఇప్పటికే రేసింగ్‌లోని వివిధ విభాగాల్లో ఆమె సాధించిన పతకాల లిస్ట్ దాదాపు 90కి చేరింది. అంతర్జాతీయ స్థాయి మోటర్ స్పోర్ట్స్ పోటీల్లోను సత్తా చాటి విజేతగా నిలిచిన తొలి భారతీయ మహిళా రేసర్‌గా ఆమె రికార్డు సృష్టించింది. టొయోటా వైస్ కప్ అందుకోవడం అలీషాకి ఎంతో ఆనందాన్నిచ్చింది. విజేతగా పతకాన్ని అందుకోవడం కన్నా భారత్ తరపున పోడియంలో జాతీయ పతాకాన్ని పట్టుకుని ఎగరవేసే అవకాశం దక్కడం హృదయాన్ని ఉప్పొంగించిందని ఆనందాన్ని పంచుకుంది.

వీల్ నుంచి రీల్‌పై...

రేసర్ ప్రపంచంలో ఛాంపియన్‌గా నిలిచిన అలీషాని సినీ అవకాశాలు వరించాయి. 'ఇరుంబు కుతిరై' అనే తమిళ చిత్రంలో గెస్ట్ రోల్‌లో కనిపిస్తారు అలీషా. తాను నటించిన రెండో చిత్రం 'సైతాన్'. అటు రేసర్‌గా ఇటు స్టార్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు అలీషా. పది మంది మహిళా బైక్ రేసర్ల బృందంతో కలసి హోండా ఆల్ లేడీస్ రేస్‌ని పూర్తిచేశారు. ప్రస్తుతం వోక్స్‌వేగన్ ఇండియన్ టీమ్ సభ్యురాలుగా ఉన్నారు అలీషా. భారత్ నుంచి పటిష్టమైన మహిళా బైక్ రేసింగ్ టీమ్‌ని సిద్ధం చేయాలనే కోరికతో మహిళా బైక్ రేసింగ్ అకాడెమీని ప్రారంభించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు.



ఇండెక్స్

స్టార్..............3

'జయం' రవి

స్ఫూర్తి..............4

న్యూరో 'అరుణం'

కార్టూన్ పంచ్......... 5

వింతలోకం..................10

నీటిలో కచేరి

యువ...............11

అబ్దుల్ ఆటో...

నడిచే ఎన్‌సైక్లోపీడియా

కొత్త పుస్తకాలు...............14

విలువైన జ్ఞాపకాలు

ఎవర్‌లాస్ట్ ఎవరెస్ట్



అట్టమీది కథ.........6

నా కళ్లతో - 12

మనసెటంటే అటే..!

తెలుసా...................15

ప్రపంచ శాంతిసేన

జీవితం 16

భార్య కోసం బావి తవ్వాడు

కథ...............18

వదల బొమ్మాళీ

రుచి.....................21

శనగల సూప్

బాల నేస్తాలు.............22

పిరమిడ్ గిఫ్ట్ ప్యాకింగ్

పద వికాసం..........24

విలనీ హీరో

విలక్షణమైన నటనతో విలన్, హీరో, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అన్ని విధాలుగా ప్రేక్షకులను అలరింస్తారు అర్జున్ రాంపాల్. అధునాతన వైద్యంలో వస్తున్న మార్పుల విశేషాలు, వింతలు సైఫై వైద్యం ద్వారా తెలుసుకోగలిగాం. పేదరికాన్ని ఎదిరించి సివిల్స్ టాపర్స్‌గా నిలిచిన కుల్‌దీప్, శ్వేత, అన్సార్ అహ్మద్‌లకి అభినందనలు. ఒంటరిగా బైక్‌పై ప్రపంచాన్ని చుట్టొచ్చిన విశాఖ వాసి భరద్వాజ్ విజయ గాథ ఆద్యంతం చదివించింది. వివిధ రకాల గవ్వల హారం, చెరువుచెలికాడు, కాళ్లు లేని జెన్నీఫర్ కథ ఆకట్టుకున్నాయి.

- టి. సత్యనారాయణ మూర్తి, విశాఖపట్టణం

అభినందనీయం

పేదరికాన్ని అనుభవిస్తూ అడుగడుగునా ఎదురౌతున్న కష్టాలను కూడా లెక్క చేయకుండా సివిల్స్ టాపర్స్‌గా నిలిచిన కుల్‌దీప్, అన్సార్, శ్వేత అగర్వాల్‌కి అభినందనలు. వారి కుటుంబనేపథ్యం తదితర విషయాలు చదువుతున్నపుడు కన్నీటిపర్యంతమయ్యాం. కాళ్లు లేకపోవడంతో పుట్టుకతోనే కన్న వారికి దూరమైన జెన్నీఫర్ సొంత కృషితో అత్యున్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణం. విశాఖ బైక్ రైడర్ భరద్వాజ్ సాహసాలు భారతీయులు గర్వపడేలా చేశాయి. పిడికెడు మట్టి, వన్య ముఖం, గవ్వల హారం బాగున్నాయి. కార్టూన్ పంచ్, జోక్స్ నవ్వు తెప్పించాయి.

- బి. శ్రీనివాస్, తెనాలి

సైఫై వైద్యం

ఈ వారం స్నేహ సంచిక చాలా ఆసక్తిని కలిగించింది. సైఫై వైద్యం ద్వారా రక్తం నుంచి మెదడు వరకు సాంకేతిక పరికరాలతో బయోనిక్ దశకు చేరుకుంటున్న టెక్నాలజీ ఆద్యంతం చదివించింది. చక్కటి రచనలతో మంచి మంచి ఆంశాలని ప్రచురిస్తున్న మీకు అభినందనలు. సివిల్స్ టాప్ ర్యాంకర్లు, కాళ్లు లేని జెన్నీఫర్ కథ, పిడికెడు మట్టి, విలనీ హీరో, సాహసమే శ్వాసగా భరద్వాజ్ దయాల సాహస యాత్రలు ఆకట్టుకున్నాయి. కార్టూన్ పంచ్, జోక్స్, గవ్వల హారం, ఇన్‌స్టెంట్ తారలు, చెరువుల చెలికాడు బాగున్నాయి.

- ఎమ్ నాగేంద్ర, అనంతపురం.

వన్య ముఖం

జంతు ప్రదర్శన శాలల్లో జంతువులు అనుభవిస్తున్న నరక యాతనని ప్రపంచానికి చాటేలా డేవిడ్ వెరైటీ మేకప్ కనువిప్పు కలిగించేలా ఉంది. వివిధ ప్రదేశాల్లో లభించే రకరకాల గవ్వల సమాహారం 'గవ్వల హారం' ఆకట్టుకుంది. విశాఖ వాసి భరద్వాజ్ చేస్తున్న ఒంటరి రైడ్‌లు సాహస యాత్రలు తలపెట్టే నేటి యువతకి మార్గదర్శకం. మతి మరుపుని ఉపాధిగా మార్చుకున్న డెంగ్‌మి, బంగారు భిక్షువు, ఇంటి నుండే చేపల వేట బాగున్నాయి.

-అంబిక, కర్నూలు

సివిల్స్ టాపర్స్

కుటుంబంలో పేదరికం పై చదువులకు అడుగడుగునా కష్టాలు అడ్డుపడినా లెక్క చేయకుండా కృషితో పైకొచ్చి చివరికి సివిల్స్ టాపర్స్‌గా మారిన రియల్ హీరోస్ అన్సార్ అహ్మద్, కుల్‌దీప్ త్రివేది.

- సుధేష్ణ, విజయవాడ

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

'జయం' రవి

జయం రవి.. మొదటి సినిమా పేరునే తన ఇంటిపేరుగా పెట్టింది చిత్రసీమ. కెరీర్ ప్రారంభించిన దగ్గర నుంచి 'జయం' నిశ్చయం అన్నట్టుగా సాగుతోంది. ఎక్కడో అడపాదడపా చిత్రాలు తప్ప చాలా వరకూ సూపర్ హిట్లే. సినిమా కుటుంబానికి చెందినా ఓ సామాన్యుడిలాగే ఆ రంగంలోకి ప్రవేశించాడు. నటనలో లోతుపాతులు తెలుసుకున్నాక హీరో అయ్యాడు. తీసిన 23 చిత్రాల్లో మాగ్జిమమ్ హిట్లే. అందులో చాలావరకు రీమేక్ అయ్యాయి. తెలుగులో రీమేక్ చేస్తే హిట్ గ్యారంటీ. భరత నాట్య కళాకారుడైన రవి తన అన్నయ్య మోహన్ రాజా దర్శకత్వంలో ఏదైనా చిత్రం తీస్తే బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్దలవ్వాల్సిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రాలే భారీ హిట్ కొట్టాయి.



- మొదట చిత్రం 'జయం' పేరు ఇంటి పేరుగా మారింది కానీ అసలు పేరు రవి మోహన్.
- 1980 సెప్టెంబర్ 10న తమిళనాడులోని మదురైలో తిరుమంగళంలో జన్మించాడు. ప్రముఖ ఎడిటర్ మోహన్ తనయుడు రవి.
- చదువంతా చెన్నైలోని జవహర్ విద్యాలయంలో పూర్తయింది. 12 ఏళ్ల వయసులోనే 'అరంగేట్రం' చిత్రంలో భరతనాట్యం చేసే కుర్రాడిలా నటించాడు.
- ఎడిటర్ మోహన్ నిర్మించిన తెలుగు చిత్రాలు 'బావ- బావమరిది', 'పల్నాటి పౌరుషం' లో బాల నటుడిగా చేశాడు.
- చెన్నైలోని లయోలా కళాశాలలో విజువల్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. ముంబైలోని కిశోర్ నమిత్ కపూర్ ఇన్‌స్టిట్యూట్‌లో నటనలో శిక్షణ పొందాడు.
- శిక్షణ పొందిన వెంటనే నటనా రంగంలోకి అడుగుపెట్టలేదు. సినిమా రంగంలో ఉన్న లోతుపాతులను తెలుసుకోవాలని మొదట అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు.
- కమల్ హాసన్ హీరోగా సురేష్ కృష్ణ దర్శకత్వంలో 2001లో వచ్చిన 'ఆలవంధన్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు.
- రవి మొదటిసారిగా హీరోగా 'జయం' సినిమాతో 2003లో తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టాడు. ఈ చిత్రానికి దర్శకుడు రవి అన్నయ్య మోహన్ రాజా. మొదటి చిత్రమే భారీ విజయం సాధించింది.
- తెలుగులో ఈ చిత్రాన్నే నితిన్ హీరోగా 'జయం' పేరుతోనే రీమేక్ చేశారు.
- తర్వాత 'ఎం.కుమారన్ సన్నాఫ్ మహాలక్ష్మి' (2004) చేశాడు దాన్ని తెలుగులో రవితేజ హీరోగా 'అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి'గా రీమేక్ చేశారు. రెండు చోట్లా విజయ ఢంకా మోగించింది.
- ఈ చిత్రంలో రవి చేసిన నటనకు విమర్శకుల ప్రశంసలు లభించాయి. తమిళనాడు స్టేట్ ఫిల్మ్ అవార్డుల్లో ఈ చిత్రంలో నటనకు గాను ఉత్తమ నటుడిగా అవార్డు వరించింది.
- 'ఉనక్కుమ్ ఎనక్కుమ్' (2006), 'సంతోష్ సుబ్రమణ్యం' (2008) చిత్రాలు మంచి విజయం సాధించాయి.
- తర్వాత చేసిన 'ధామ్‌ధూమ్', 'జననాథన్ పెరాన్మై' వంటి చిత్రాలు కూడా తన కెరీర్‌లో చెప్పుకోదగ్గవే.
- ఆయన హీరోగా చేసిన 'మాజై' కూడా భారీ హిట్ కొట్టింది. తెలుగులో కూడా ప్రభాస్ హీరోగా 'వర్షం' పేరుతో తీశారు.
- 2015లో రవి చేసిన 'తని ఒరువన్' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్ళు సాధించింది. రూ. 20 కోట్లతో నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.105 కోట్లు కలెక్ట్ చేసింది.
- కెరీర్‌లో మరో మైలు రాయిగా నిలిచే ఆ చిత్రాన్ని తీసింది జయం రవి అన్నయ్యే. కథ అందించింది కూడా మోహన్ రాజానే. 'తని ఒరువన్'లో ఒకప్పటి స్టార్ హీరో, విలక్షణ నటుడు అరవింద్ స్వామి ప్రతినాయకుడిగా చేయడం మరో విశేషం.
- మోహన్ రాజా డైరెక్షన్‌లోనే అంతకు ముందు వచ్చిన 'సంతోష్ సుబ్రమణ్యం' కూడా తెలుగులో బొమ్మరిల్లు పేరుతో రీమేక్ చేశారు. ఈ చిత్రంలో ఆయన నటనకు ఫిల్మ్ ఫేర్ అవార్డుల్లో ఉత్తమ నటుడుగా నామినేట్ అయ్యాడు కూడా.
- గత ఏడాది 'తని ఒరువన్'తో పాటు 'రోమియో జూలియట్', 'సకల కళా వల్లవన్', 'భూలోహమ్' చిత్రాల్లో చేస్తే ఆ నాలుగు కూడా సూపర్ హిట్లయ్యాయి. చాలారోజులకు ఓ పెద్ద హీరోవి ఒకే ఏడాది 4 చిత్రాలు రావడం అవి హిట్లవ్వడం సంచలనం కలిగించింది.
- రోమియో జూలియట్, తని ఒరువన్, భూనోహమ్ చిత్రాలలో నటనకు ఉత్తమ నటుడు పురస్కారాలు లభించాయి.
- ఈ ఏడాది తమిళ సూపర్ స్టార్ విజయ్‌తో కలసి ఓ సినిమాలో నటించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.
- తమిళంలో మొదట జోంబీ చిత్రం 'మిరుథన్' తీసిన హీరో రవినే.

ఫేవరెట్స్

ఫుడ్ : చికెన్ బిర్యానీ

నటులు : కమల్ హాసన్, శ్రీదేవి

రంగు : నలుపు

చిత్రం : మౌన రాగం

- కొప్పుశెట్టి దేవరాజు



న్యూరోలో 'అరుణం'

సరిగ్గా రెండేళ్ల క్రితం సినీ నటుడు నజీర్ కుమారుడు ఫైజల్ అతని స్నేహితులతో కలిసి చెన్నైలో సరదాగా డ్రైవ్ చేస్తున్నాడు. సరిగ్గా ఈసీఆర్ రోడ్డులోకి వచ్చే సరికి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముగ్గురు స్నేహితులు అక్కడి కక్కడే చనిపోయారు. మిగిలిన వారంతా తీవ్రంగా గాయ పడ్డారు. వారిలో ఫైజల్ ఒకడు. తలకు బలమైన గాయాలతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన అతడు బతుకుతాడన్న నమ్మకం లేదు. ఇప్పుడు అదే ఫైజల్ కోలుకుని నెమ్మదిగా పనులు చేసుకోగలుగుతున్నాడు. ఫైజల్ ఒక్కడే కాదు తమిళనాడులో తలకు గాయాలై చావుకు దగ్గరగా వెళ్లిన వారెందరో ఇలా కోలుకుని కుటుంబ సభ్యులతో గడపగలగడానికి కొత్త జీవితాన్నిచ్చారు డాక్టర్ అరుణ్ కుమార్.

చిన్నతనంలో చదువులోనూ, క్రీడల్లోనూ అరుణ్ కుమార్ ఎంతో ఉత్సాహంగా ఉండేవారు. హాకీ అంటే బాగా ఇష్టం. అలాగే చర్చిలో గీతాలు ఆలపించేవారు. వీటిలో ఎంత ఉత్సాహంగా ఉండేవారో ఇంటి పనుల్లోనూ అంతే. కూర కోసం తెచ్చే మాంసాన్ని ముక్కలు కోయడం, శుభ్రం చేయడంలో ఆసక్తి కనబరిచేవారు. ఈ విషయంలో తల్లిదండ్రులు అతన్ని నిరుత్సాహ పరిచేవారు. భవిష్యత్తులో ఏమౌతాడోనని తంజావూర్‌లో బ్యాంక్ మేనేజర్‌గా పనిచేసే తండ్రి భయపడేవారు. అరుణ్ కుమార్ డాక్టర్ అయిన తర్వాత తండ్రే ఎక్కువ ఆనందపడ్డారు.

ఆ ఆసక్తే న్యూరోసర్జన్‌ను చేసింది

మెదడు, మానవ ప్రవర్తన అంటే అరుణ్ కుమార్‌కు చిన్నతనం నుంచే ఆసక్తి ఉండేది. అదే ఆయన్ను న్యూరో సర్జన్‌ను చేసింది. వెల్లూరులోని సీఎంసీ (క్రిస్టియన్ వైద్య కళాశాల)లో రాకెట్ సైన్స్ అంత ప్రాధాన్యం ఉండేది న్యూరో సర్జరీ కోర్సుకే. ఇది చాలా క్లిష్టమైన కోర్సు అయినప్పటికీ ఆసక్తి ఆయనను అటువైపు అడుగులు వేయించింది. సీఎంసీలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన అరుణ్ కుమార్ అక్కడే న్యూరో సర్జరీ కోర్సులో పట్ట భద్రులయ్యారు. "నేను ప్రముఖ న్యూరో సర్జన్‌గా తయారయ్యానంటే ఆ క్రెడిట్ అంతా మా అధ్యాపకులు డాక్టర్ ఎం.జాకబ్ కెనడీ, డాక్టర్ బి.రామ్మూర్తికే దక్కుతుంది" అని అంటారు. న్యూరో సర్జరీ అంటే మెదడు వరకే పరిమితం కాదు. ఇది వెన్నులోని అన్ని నరాలకు సంబంధించి ఉంటుంది. వీటిపై అరుణ్ కుమార్ రాసిన అనేక వ్యాసాలు సైన్స్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. విద్యార్థులు రాసిన వ్యాసాలు జర్నల్స్ ప్రచురితమవ్వడమంటే మాటలు కాదు. అటువంటిది దేశంలో ఏ విద్యార్థికి రాని గౌవరం అరుణ్ కుమార్‌కు దక్కింది. అత్యధిక వ్యాసాలు రాయడంతోపాటు జర్నల్స్‌లో ప్రచురితమైన వ్యక్తిగా ఆయన రికార్డు సాధించారు. ఈ వ్యాసాలన్నింటి పైనా అనేక పరిశోధనలు, విశ్లేషణలు జరగడం విశేషం.

95 శాతం విజయవంతం

న్యూరోసర్జన్ పట్టా పొందిన తర్వాత అరుణ్ కుమార్ మొదటిసారిగా కత్తి పట్టింది... సూది పెట్టి కుట్లు వేసింది... పిట్యూటరీ గ్రంధికి సంబంధించి నిర్వహించిన ఎండోనాసల్ ఆపరేషతోనే. దక్షిణ తమిళనాడులో మొదటి ఇంటర్–క్రానికల్ ఎన్యురిజం క్లిప్పింగ్ కూడా ఇదే. ఈ ఆపరేషన్ చేయడం ద్వారా అరుణ్ కుమార్ కన్న కలలు ఒక గమ్యానికి చేరాయి. అలాగే న్యూరో సర్జన్‌గా ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. బ్రెయిన్ క్యాన్సర్, తలలో గడ్డలు, బ్లీడింగ్ ఉన్న రోగులు గంపెడంత ఆశతో అరుణ్ కుమార్ దగ్గరకు వస్తుంటారు. ఆయన చేసిన న్యూరో సర్జరీల్లో 95 శాతం విజయవంతమయ్యాయంటే మాటలు కాదు మరి. సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడుపుతున్నా స్కైప్ ద్వారా రోగుల వివరాలు తెప్పించుకుని పరిశీలిస్తారు. వారిలో ఏ రోగి పరిస్థితి బాగోలేకపోయినా ఆయన చాలా నిరుత్సాహంగా కనిపిస్తారు. సీఎంసీలో చిన్న చితకా కలిపి రెండొందలకు పైగా ఆపరేషన్లు చేసిన ఆయనను మత్తు వైద్యులు (ఎనస్థీషియన్స్) చాలా ఇష్టపడతారు. రోగికి శస్త్ర చికిత్స చేయడానికి నిపుణుడు ఎంత ముఖ్యమో మత్తు వైద్యుడూ అంతే అవసరం. శస్త్ర చికిత్స పూర్తయ్యే వరకు ఆయన థియేటర్‌లో ఉండాల్సిందే. తమిళనాడులోని మత్తు వైద్యులు మాత్రం అరుణ్‌కుమార్‌ను బాగా అభిమానిస్తారు. ప్రతి శస్త్రచికిత్సను ఆయన వేగంగా పూర్తి చేయడమే దీనికి ప్రధాన కారణం. దాదాపుగా పదహారు గంటలపాటు శస్త్రచికిత్సలు నిర్వహించిన న్యూరో సర్జన్‌గా అరుణ్‌కుమార్ రికార్డు నెలకొల్పారు. అదే కాదు అవసరమైతే యాక్సిడెంట్ స్పాట్‌కు బృందంతో కలసి వెళ్లి శస్త్ర చికిత్సలు చేసిన సందర్భాలున్నాయి. స్పాట్‌లో ఏవైనా జంతువులకు గాయాలైనా వాటికి చికిత్సనందించి ప్రాణాల్ని కాపాడతారు. అందుకే ఆయన్ను ప్రజలు కూడా అభిమానిస్తారు.

దాదాపుగా పదహారు గంటలపాటు శస్త్రచికిత్సలు నిర్వహించిన న్యూరో సర్జన్‌గా అరుణ్‌కుమార్ రికార్డు నెలకొల్పారు. అదే కాదు అవసరమైతే యాక్సిడెంట్ స్పాట్‌కు బృందంతో కలసి వెళ్లి శస్త్ర చికిత్సలు చేసిన సందర్భాలున్నాయి. స్పాట్‌లో ఏవైనా జంతువులకు గాయాలైనా వాటికి చికిత్సనందించి ప్రాణాల్ని కాపాడతారు.



- జి.శ్రీనివాస

కార్టూన్ పంచ్





ఎంత కాలం



కొత్తగా వచ్చిన ఆఫీసర్ తనని చూసిన లేవకుండా పనిచేస్తున్న గుమస్తా అప్పారావు దగ్గరకెళ్ళి నువ్వెంత కాలంగా పనిచేస్తున్నావ్ అనడిగాడు.

ఇంతకు ముందున్న ఆఫీసరుగారు ఉద్యోగం నుంచి తీసేస్తానని బెదిరించినప్పట్నుండండీ...అన్నాడు అప్పారావు రాయడం ఆపకుండా.

ప్రసాదం



ఇద్దరు ప్రేమికులు పార్క్‌లో కూర్చుని ఇలా మాట్లాడుకుంటున్నారు

ప్రేమికుడు: నాకు నిన్న రాత్రి అందమైన కల వచ్చింది.

ప్రేమికురాలు: అవునా... ఇంతకీ ఆ కలలో ఏమైంది?

ప్రేమికుడు: కలలో నాకు ఒక అందమైన, తెలివైన అమ్మాయితో పెళ్లైపోయింది.

ప్రేమికురాలు: అవునా అయితే నేను వెళ్ళి గుడిలో ప్రసాదం ఇవ్వాలి.

ప్రేమికుడు: కానీ నాకు పెళ్ళి వేరే అమ్మాయితో కదా అయ్యింది నువ్వెందుకు ప్రసాదం ఇస్తావు..?

ప్రేమికురాలు: నీతో నాకు విముక్తి కలిగితే ప్రసాదం ఇస్తాను అని మొక్కుకున్నా అందుకే

ప్రేమికుడు:.....!!!

కాలి జ్ఞానం

బయోలజీ ప్రాక్టికల్ మౌఖిక పరీక్ష జరుగుతోంది

ప్రొఫెసర్: ఈ పక్షి కాళ్ళు చూసి దీని పేరు చెప్పు?

వెంగళప్ప: తెలీదు సార్!

ప్రొఫెసర్: నిన్ను ఫెయిల్ చేస్తున్నా నీ పేరేంటి?

వెంగళప్ప: నా కాళ్ళు చూసి తెలుసుకోండి ..??

ఎవర్‌లాస్ట్ ఎవరెస్ట్

ప్రతి అధిరోహణ ఒకేలా ఉండదనేది ఎవరెస్ట్‌ను ఎక్కే ప్రతి పర్వతారోహకుడు చెప్పే మాట. ఎవరెస్ట్ ఎందుకు ఎక్కుతారనే ప్రశ్నకు జవాబు అంటూ వెదికితే అది అంతెత్తున అసాధ్యంగా నిలిచిన ఆ పర్వతంలానే ఉంటుంది. ఎవరెస్ట్ ఎక్కితే అంతా ఎవర్‌లాస్టే. సాహసం, ఖ్యాతి, జ్ఞాపకాలు, విజయగాథలు, జీవిత పాఠాలు అన్నీ చెరిగిపోకుండా ఎవరెస్ట్ శిఖరంలా అన్నింటి కన్నా ఎత్తున గంభీరంగా నిలిచి ఉంటాయి.

ప్రాణాలకు తెగించి ఎవరెస్ట్‌ను ఎందుకు ఎక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కొక్కరిదీ ఒక్కో కరుకైన అక్కర. ఆ అక్కర తెగిన ప్రాణ బంధాన్ని మరచేందుకో. ఆ అక్కర ప్రకృతిని జయించాలన్న కాంక్షదో... జీవితానికో కథ మిగుల్చుకోవాలనో... పదిమందికీ ఓ కథావస్తువ కావాలనో... దాహం తీరని సాహసానిదో... ఆ అక్కర అమేయంలో ఏకం కావాలనే మోహానిదో. తెలీదు కానీ ఆ అక్కర ఒక కొత్త జీవితాన్ని అనేక చావుల తర్వాత అందుకున్నట్టుండే భావోద్వేగానికి. అంతకు ముందు ఉన్న అన్ని ఓటముల్ని ఒక్క గెలుపుతో అధిరోహించడానికి. అది గెలుపు కన్నా ఎక్కువ. జీవితం కన్నా ఎక్కువ. పర్వతారోహకులే కాదు ఎవరెస్ట్‌ను చూసేందుకు వెళ్లే పర్యాటకులు ఆ శిఖరంతో ప్రేమలో పడిపోతారు. ఆ ప్రేమ ఎంత బలంగా మారిపోతుందంటే ప్రాణాలకైనా తెగించి ఆ శిఖరాన్ని చేరుకోవాలని, అక్కడి మంచును తడిమిచూడాలని. ఏదో జెనెటిక్ ఇంప్రింట్‌లా అది మనలో కలిసిపోతుంది.ఒక్కసారి ఎవరెస్ట్‌ను నేరుగా చూసినా అధిరోహించే ప్రయత్నం చేసినా దాని ఎఫెక్ట్ జీవితాంతం ఉండిపోతుంది. అంత బలమైన ముద్ర వేస్తుంది ఎవరెస్ట్. అందుకే పదుల ప్రయత్నాల్లో ఫ్రాస్ట్ బైట్‌లతో దెబ్బతిన్నా, చావు వరకు వెళ్లొచ్చిన మరో ప్రయత్నం ఆపరు చాలామంది. కొందరికి ఎన్నిసార్లు సమ్మిట్‌ను కలిసినా మరోసారి అనే దాహం మాత్రం తీరదు.

నేపాల్ భూకంపం, 2014 అవలాంచ్ తర్వాత మళ్లీ ఎవరెస్ట్ అధిరోహణ సీజన్ మొదలైంది. మిగతా నెలల కన్నా ఏప్రిల్, మే నెలల్లో అనుకూలంగా ఉంటుంది. రెండేళ్ల విరామం తర్వాత కావడంతో సుమారు 400 మంది పైగా పర్వతారోహకులతో బేస్ క్యాంప్ నిండిపోయింది. వీరిలో వంద మంది షెర్పాలు. రూట్‌ను వేయడంతోపాటు గైడ్‌లుగా బృందం లీడర్లుగా వారు పర్వతారోహకుల కలను సాకారం చేస్తారు.



- అజయ్ కుమార్ వారాల
9502395077

అట్టమీది కథ

ప్రపంచంలోనే అతి ఎత్తైన శిఖరం నేపాలీ హిమాలయ సానువుల్లో దాగుందనే విషయాన్ని శతాబ్దంన్నర క్రితం భారత సర్వేయర్ల బృందమే ట్రిగానోమెట్రిక్ లెక్కల ద్వారా అంచనా వేసింది. 1920ల్లో ఎవరెస్ట్‌ను ఎక్కినంత పని చేసిన జార్జ్ మల్లోయ్ ఎక్స్‌పెడిషన్స్‌తో అధిరోహణ యుగం ప్రారంభమైంది. రెండో ప్రయత్నంలో జార్జ్ మల్లోయ్ ఆయన స్నేహితుడు గల్లంతైనా మనిషి సాహసం వెనుకడుగు వేయలేదు.

మనిషి గెలిచాడు

1951లో ఎడ్మండ్ హిల్లరీ తదితర పర్వతారోహకులు దక్షిణం వైపు భాగాన్ని చూడగలిగారు. అక్కడి నుంచి పైకి చేరుకోవాలని అనుకున్నారు. టెన్జింగ్ నార్గే మరో జట్టుతో కొన్ని ప్రయత్నాలు చేశాడు. 1952లో స్విట్జర్లాండ్‌కు చెందిన పర్వతారోహకుడు రేమండ్ లంబార్ట్‌తో కలసి సాహసం చేసి అప్పటి వరకు వెళ్లగలిగిన చోటు కన్నా ఎత్తైన ప్రాంతానికి చేరుకున్నారు. 1953 బ్రిటిషర్ జాన్ హంట్ అంతకు ముందు ఉపయోగించని అధునాతన పరికరాలు, పనిముట్లతో పాటు ఓ భారీ బృందాన్ని వెంటేసుకుని బయలుదేరి కొత్త పద్ధతిని పరిచయం చేశాడు. ఖాట్మండు నుంచి భగావోకు కొన్ని టన్నుల ఎక్విప్‌మెంట్‌తో చేరుకున్నారు. అక్కడ నుంచి 17 రోజుల ట్రెక్కింగ్‌తో సోలు ఖుంబూలోని థ్యాంగ్బోచే వెళ్లారు. అక్కడ బేస్ క్యాంప్‌ను ఏప్రిల్ 12న వేశారు. అప్పుడే వారికి తెలిసింది ఎవరెస్ట్ అధిరోహణలో అతి కీలకమైంది ఖుంబూ హిమపాతమని. క్రియాశీలంగా వుండే ఈ హిమానీనదం ఎప్పుడు ఏ సమస్యలు తెస్తుందో తెలీదు. దాని గుండా ఓ రూట్ తీసుకోడానికి చాలారోజులు పట్టింది. ఖుంబూ గ్లేసియర్ నుంచి హిమపాతం వరకు 9 క్యాంపులు వేశారు. మే 21న విల్ఫ్రెడ్ నోయిస్, అన్నులు



1912లో రొంగ్‌బూక్ గ్లేసియర్ వద్ద వేసిన క్యాంపు

దక్షిణ కొసకు చేరారు. అదో పెద్ద విజయం. ఇక చివరి అంకం సమ్మిట్‌ను చేరడమే. ఈ మిషన్‌పై తొలి అస్సాల్ట్ పార్టీ మే 26న రంగంలోకి దిగింది. ఆక్సిజన్ ఎక్విప్‌మెంట్‌తో బయలుదేరిన టామ్ బౌర్డిల్లాన్, చార్లెస్ ఇవాన్స్‌తో కూడిన ఆ జట్టు సమయానికి సమ్మిట్‌ను చేరలేమని వెనుదిరిగింది. అదే ఎడ్మండ్ హిల్లరీ, టెన్జింగ్ నార్గేలకు చరిత్ర సృష్టించే అవకాశాన్నిచ్చింది. రెండో అస్సాల్ట్ పార్టీగా వీరివురూ మే 28న బయలుదేరారు. 8503 మీటర్లు (27, 900 అడుగులు) ఎత్తున క్యాంప్ 9ని ఏర్పాటు చేశారు. అత్యంత గడ్డు చలిరాత్రి గడిచాక ఉదయం 6:30కు ఆరోహణ ప్రారంభించి 9 గంటలకు దక్షిణ సమ్మిట్‌ను చేరుకున్నారు. దక్షిణ కొస మీదుగా జాగ్రత్తగా అడుగులు వేసుకుంటూ వెళ్లగా ఓ ఎత్తైన ప్రాంతంలోకి చేరారు. వారి దిగువన భూమంతా పరుచుకున్న భావనకు లోనయ్యారు. అంటే ఎవరెస్ట్ శిఖరాన్ని చేరారన్నమాట. 1953 మే 29 11:30 గంటలకు ఎవరెస్ట్‌పై మనిషి గెలిచాడు. సంతోషంతో తన మంచు గొడ్డలిని ఆడిస్తూ టెన్జింగ్ నార్గే ఫొటో దిగాడు. దాని మీద భారత్, నేపాల్, గ్రేట్ బ్రిటన్, ఐక్యరాజ్యసమితికి చెందిన పతాకాలున్నాయి. న్యూజిల్యాండర్ అయిన ఎడ్మండ్ వీటితో పాటు తమ దేశ పతాకాన్ని ప్రదర్శించి ఇది విశ్వమానవుని ఘనతగా ప్రకటించారు.

జార్జ్ మల్లోయ్, టెన్జింగ్ నార్గే, ఎడ్మండ్ హిల్లరీతో పాటు ఎరిక్ షిప్టన్ పేరు కూడా ఎవరెస్టంత మనిషి సాహసంలో తప్పకుండా చెప్పుకోవాలి. 1930ల్లో మొదలైన ఈయన సాహస యాత్రలు 50వ దశకం వరకు కొనసాగాయి. ఎవరెస్ట్‌ను ఛేదించగలమనే విశ్వాసాన్ని ఇచ్చినవారిలో షిప్టన్ ఒకరు. షిప్టన్ తీసిన ఓ ఫొటోగ్రాఫే 'యెతీ' అనే భారీ వానర-మానవ జీవి, లేదా ప్రపంచం ఎరుగని ఓ మంచు మనిషికి చెందినదని పరిశోధకులు భావిస్తారు.

అదెంతో సంచలనం సృష్టించింది. ఎవరెస్ట్ భయాలకు ఇది మరో జోడింపు అయ్యింది.

ఎవరెస్ట్ శిఖరానికి దారేది

ఎవరెస్ట్ శిఖరం చేరేందుకు 16 మార్గాల్ని ఎడ్మండ్ హిల్లరీ బృందం ఎక్స్‌పెడిషన్ నాటికే గుర్తించారు, కానీ ఇప్పుడు రెండిటినే ఉపయోగిస్తున్నారు. ఒకటి నేపాల్ నుంచి దక్షిణ లేదా ఆగ్నేయ దిశగా, రెండోది టిబెట్ నుంచి ఉత్తర రిడ్జ్ మీదుగా. టిబెట్ నుంచి రోంగ్‌బుక్ గ్లేసియర్‌కు చేరుకుని అక్కడ నుంచి ఛాంగ్త్సే మీదుగా ఉత్తర కొసకు చేరుకుంటారు. ఎక్కువ మంది నేపాల్ రూట్‌నే ఎంచుకుంటారు. ఖాట్మండు నుంచి నాంచే బజార్ మీదుగా లూక్లాకు చేరుకుంటారు. అక్కడి నుంచి బేస్ క్యాంప్‌కు ట్రెక్ చేస్తూ వెళ్లాలి. దీనికి 6-8 రోజులు పడుతుంది. పర్వతారోహణ పరికరాలు, సప్లైలు జడల బర్రెల సాయంతో రవాణా చేస్తారు. ఖుంబూ గ్లేసియర్ దగ్గర బేస్‌క్యాంప్ ఉంటుంది. ఇక్కడ రెండు మూడు వారాలు గడిపి హైఆల్టిట్యూడ్ ప్రభావం తగ్గించుకుంటారు.

బేస్ క్యాంప్ - 17,700 అడుగులు

ఇక్కడే శాటిలైట్ ఫోన్లు ఇతర కమ్యూనికేషన్ వ్యవస్థ ఉంటుంది. ఇక్కడ నుంచే పర్వతారోహకుల క్షేమ సమాచారాల్ని కుటుంబాలకు, స్నేహితులకు, మీడియాకు తెలియజేస్తుంటారు.

ఐస్ ఫాల్ 18 వేలు-20 వేల అడుగులు

అత్యంత ప్రమాదకరమైన ప్రాంతమిది. దీన్ని సాధ్యమైనంత వేగంగా దాటేందుకు ప్రయత్నిస్తారు. ఉదయం 4-5 గంటల మధ్య క్రియాశీలత తక్కువ. దాటేందుకు 3-8 గంటలు పడుతుంది.

క్యాంప్1 (వేలీ ఆఫ్ సైలెన్స్) - 20 వేలు-21 వేల అడుగులు

మంచు పూర్తిగా నిండి బల్లపరుపుగా విశాలంగా ఉండే ప్రాంతం. అగాథాల్లోకి చేర్చే భారీ పగుళ్లు కూడా మంచుతో కప్పబడి ట్రాప్స్‌లా

ఉంటాయి.
ఇక్కడ నుంచే ఎవరెస్ట్‌ను దగ్గరగా చూసే అవకాశం కలుగుతుంది. దాటేందుకు 3-7 గంటలు పడుతుంది.

క్యాంప్ 2 - 21 వేల అడుగులు

ల్హోట్సే మంచు గోడ పాద భాగంలో ఉండే ఈ ప్రాంతంలో బండరాళ్ల జాడ తెలుస్తుంది. ఇక్కడ మేఘాలు చుట్టు ముడతాయి. దిగువ హిమాలయ ప్రాంతాల నుండి ఇవి ఎగబాకుతూ క్యాంప్ పక్క నుంచి ఎవరెస్ట్‌పైకి చేరుతున్నట్లు అనిపిస్తుంది.

క్యాంప్3 (ల్హోట్సేవాల్) - 22,300-26,300 అడుగులు

నిలువున 1200 మీటర్లు (4 వేల అడుగులు) ఎత్తుండే మంచు గోడ ఇది. ఎంత దూరం పైకి చేరారో.. అస్సలు పైకి ఎగబాకుతున్నారో లేదో కూడా తెలీని భ్రమ కలుగుతుంది. మధ్యలోకి చేరాక ఓ ఉబ్బెత్తు మంచు దిమ్మెలు తగులుతాయి. అవి దాటాక యెల్లో బ్యాండ్, బ్లాక్ టర్టల్ అనే రెండు భారీ రాతి భాగాల వైపు చేరుకుంటారు. దాటేందుకు 4-8 గంటలు పడతుంది.

క్యాంప్ 4 (డెత్ జోన్) -26 వేల అడుగులు

వాతావరణం చివరి అంచున ఉన్నట్టుంటుంది. ఇక్కడి నుంచి టిబెట్ పీఠభూమి, హిమానీ నదాలు, కాంచనగంగ, ల్హోట్సే, మకాలు పర్వతాలు దూరంగా కనిపిస్తాయి. ఆక్సిజన్ అందడం కష్టమైపోతుంది.

దక్షిణ సమ్మిట్

దారి మరీ సన్నగా ఉంటుంది. ఎడారుల్లో మాదిరి ఇక్కడ కూడా మిరేజ్ (ఎండమావి) భ్రమ కలుగుతుందని అంటారు. పొగ మంచులో పర్వత శిఖరం ప్రతిబింబం కనిపించి మరో పర్వతం పక్కనే ఉన్నట్టుంటుందట. దక్షిణ శిఖరాగ్రానికి చేరాక రెండు గంటల లోపే ఎవరెస్ట్ శిఖరానికి చేరుకుంటారు. కానీ మధ్యలో అడ్డుపడే నైఫ్ రిడ్జ్ (కత్తి కొస) అటు టిబెట్‌ను ఇటు నేపాల్‌ను చీలుస్తున్నట్టు సన్నగా కనిపిస్తుంది. ఒక్కో అడుగు జాగ్రత్తగా వేసుకుంటూ వెళ్లాలి. ఇక్కడే హిల్లరీ స్టెప్ ఉంటుంది. అది దాటాక ఉత్తర కొసకు చేరుకుంటారు అంటే ఎవరెస్ట్ అధిరోహణ పూర్తయిందన్నమాట.

ఎవర్ బెస్ట్

- 1990లో ఎడ్మండ్ హిల్లరీ కొడుకు పీటర్, 1996లో టెన్జింగ్ నార్గే కుమారుడు జమ్లింగ్ ఎవరెస్ట్‌ను అధిరోహించి తండ్రులకు తగ్గ తనయులని పించుకున్నారు.
- రీన్‌హోల్డ్ మెస్నర్ ఒంటరిగా ఎటువంటి ఆక్సిజన్ సిలిండర్ల వాడకం లేకుండా ఎవరెస్ట్‌ను 1980లో అధిరోహించాడు.
- పెంబా డోర్జె షెర్పా, మోని ములెపటి 2005 మార్చి 30న ఎవరెస్ట్ సమ్మిట్ మీద వివాహం చేసుకున్నారు. ఇదే తొలిసారి.
- 2013 మే 22న 13 ఏళ్ల వయసుకే జోర్డాన్ రోమిరో ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకున్నాడు.
- 80 ఏళ్ల వయసులో యుచిరో మీయ్‌రా 2013లో సమ్మిట్ చేరి ప్రపంచాన్ని షాక్‌కు గురిచేశాడు. 73 ఏళ్లకు తమాయ్ వతనాబె అనే మహిళా క్లైంబర్ ఆ ఫీట్‌ను 2012లో చేసింది. ఇద్దరూ జపనీయులే.
- మన అమ్మాయి మాలావత్ పూర్ణ 13 ఏళ్లకే ఎవరెస్ట్ శిఖరాన్ని చేరి అతి పిన్నవయస్కురాలిగా రికార్డు నెలకొల్పింది.
- మల్లి మస్తాన్ బాబు ఎవరెస్ట్‌తో సహ అకాన్‌గువా, డెనాలి, ఎల్బ్రస్, కిలిమంజారో, కోస్యూజ్కో, విన్సన్ మాస్సిఫ్, కార్స్టెన్జ్ పర్వతాల్ని కేవలం 172 రోజుల్లో (2006 జనవరి19-జులై 10 మధ్య) 'సెవెన్ సమ్మిట్'ను పూర్తి చేసి సంచలనం సృష్టించాడు.
- ఎవరెస్ట్ ఎక్కిన తొలి భారతీయురాలు బచేంద్రీపాల్ అయితే అరుణిమా సిన్హా ఆ ఫీట్ చేసిన తొలి వికలాంగురాలు.(బచేంద్రీ శిక్షణలో)
- న్యూజిల్యాండ్‌కు చెందిన రెండు కాళ్లు లేని మార్క్ ఇంగ్లిస్ ఎవరెస్ట్‌ను 2006లో అధిరోహిస్తే, నేపాల్‌కు చెందిన రెండు చేతులూ లేని సుదర్శన్ గౌతమ్ 2013లో సాహసం చేసి నివ్వెరపరిచారు.
- ఎవరెస్ట్ శిఖరాన్ని తీరా చేరాక అక్కడ ఉండగలిగేది కేవలం అరగంట మాత్రమే. కానీ బాబు షెర్పా 1999లో ఏకంగా 21 గంటల పాటు ఎవరెస్ట్ శిఖరం మీద గడిపాడు.
- అపా షెర్పా, పూర్బ షెర్పాలు ఇప్పటి వరకు 21 సార్లు ఎవరెస్ట్‌ను అధిరోహించి రికార్డు సృష్టించారు.
- స్లోవేకియాకు చెందిన 38 ఏళ్ల డేవోరిన్ కార్నికర్ 2000 అక్టోబర్ 7న 12 వేల అడుగుల ఎత్తు నుంచి దక్షిణ భాగం నుంచి బేస్ క్యాంప్‌కు స్కీయింగ్ చేస్తూ చేరుకున్నాడు.
- అత్యంత వేగంగా ఎవరెస్ట్‌ను అధిరోహించిన వ్యక్తిగా పెంబా డోర్జే షెర్పా పేరు చెబుతారు. ఆయన కేవలం 8 గంటల 10 నిమిషాల్లో ఎవరెస్ట్ శిఖరానికి చేరుకున్నాడు.
- 1980లో చలికాలంలో తొలిసారిగా ఎవరెస్ట్‌ను అధిరోహించారు పోలెండ్‌కు చెందిన లెస్కా సిచీ, క్రిస్తాఫ్ వీలిక్కి.
- ఎవరెస్ట్ ఎక్కిన తొలి అంధ వ్యక్తి అమెరికాకు చెందిన ఎరిక్ వీయ్హెన్‌మేయర్ (2001).
- భారత్ తొలి సాహసయాత్రకు నేతృత్వం వహించింది కెప్టెన్ ఎమ్మెస్ కోహ్లీ బృందం.

> నిజానికి భూమ్మీద ఎత్తైన పర్వతం, చోటు రెండూ కాదు ఎవరెస్ట్. అది కేవలం సముద్ర మట్టం నుంచి ఎత్తైంది మాత్రమే. హవాయిలోని మౌనా కీయా అనే అగ్ని పర్వతం మొత్తం ఎత్తు సముద్రం కింది నుంచి లెక్కిస్తే 10,200 మీటర్లు ఉంటుంది. కానీ సముద్ర మట్టం నుంచి 4205 మీటర్లు ఎత్తు మాత్రమే. భూగోళం భూమధ్య రేఖ ప్రాంతంలో పైకి ఎగదన్నినట్టు ఉంటుంది. దానికి కేవలం 1 డిగ్రీ కోణంలో ఉండే ఈక్వెడార్‌లోని చిమ్‌బొరాజో పర్వత శిఖరం నిజానికి భూమ్మీద ఎత్తైన చోటు. సముద్ర మట్టం నుంచి దీని ఎత్తు మాత్రం 6,267 మీటర్లే.

ఎవరెస్ట్ డార్క్‌సైడ్

2016 సీజన్ అలా మొదలైందో లేదో వారానికే ఆరుగురు ప్రాణాలు వదిలారు. వీరిలో సుభాష్ పాల్ అనే 44 ఏళ్ల భారతీయుడు కూడా ఉన్నాడు. మరో ఇద్దరు దేశీయులు గల్లంతయ్యారు. తొలిసారిగా ఎవరెస్ట్ ఎక్స్‌పెడిషన్ చేసిన జార్జ్ మల్లోరీ, ఆండ్రూ ఇర్విన్ 1922-24 రెండు ప్రయత్నాల్లో శిఖర దర్శనం కోసం పరితపించి ఇద్దరూ గల్లంతయ్యారు. 75 ఏళ్ల తర్వాత మల్లోరీ శవం బయటపడింది. ఎవరెస్ట్ అధిరోహణ అంటే ప్రాణాలతో చెలగాటమే.

అది 2010. బెల్జియంకు చెందిన పర్వతారోహకుడు గీర్ట్ వాన్ హర్క్ ఉత్సాహంగా అధిరోహణ మొదలెట్టాడు. గీర్ట్ కొన్ని వేల అడుగుల ఎత్తుకు చేరేసరికి ఎవరెస్ట్ ఎక్కడంలో ఎందుకంత ఘనతని ఆలోచనలో ఉన్నాడు. ఇంతలో దూరంగా ఓ చోట ప్రకాశవంతమైన రంగు కనిపించింది. ఆ చోటుకు వడివడిగా వెళ్లాడు. ఎవరో మంచులో కూరుకుపోయారని చేయందించబోయాడు. తీరా చూస్తే అదో బ్యాగ్. దాన్ని కాస్త పక్కకు లాగితే ఎవరిదో మృతదేహం. కళ్లను పక్షులు పీక్కు తినకుండా తోటి పర్వతారోహకులు బ్యాగ్‌ను తలకు అడ్డుగా

పెట్టారని అర్థమైంది. ఇదే పరిస్థితి తనదైతే ఆ ఊహే వెన్నులో ప్రకంపనలు సృష్టించింది. అంతే గీర్ట్ బేస్ క్యాంపు వైపు దారి పట్టాడు. కిందకు వచ్చాక కానీ అతడిలో వణుకాగలేదు. ఎవరెస్ట్‌లో రెయిన్‌బో రిడ్జ్ అనే ఓ చోటుంది. అక్కడ ఇంద్ర ధనస్సులేమి కనబడవు. పైనుంచి కిందకు జారిపడిన చాలామంది పర్వతారోహకుల మృతదేహాలపై ఉన్న రంగురంగుల సూట్లు ఆ పేరొచ్చేలా చేశాయి.

మ'రణం'..

మంచు తుఫాన్‌లు, అవలాంచ్‌లు, క్యాచ్‌మెంట్ బేసిన్ లోయలు, వేల అడుగుల అగాథాలకు చేర్చే మంచు పగుళ్లు, ఉన్నట్టుండి మారిపోయే దారి తీరుతెన్నులు ఇలా ఎవరెస్ట్‌ను అధిరోహించడమంటే మృత్యువుతో పోరాటమే. పదుల ఏళ్లు గడిచినా కూడా మరోసారి ఆ మజిలీలో దారిన వారి మిత్రుల మృతదేహాలు ఎదురుపడితే చూసి కంటతడి పెట్టుకోవడం ఇంకెక్కడా ఎదురవ్వదు. ఎవరెస్ట్‌పై ఎన్నో మృతదేహాలు మార్గంలో పర్వతారోహకులకు ఎదురుపడతాయి. 1996లో చనిపోయిన స్కాట్ ఫిషర్ మృతదేహాన్ని అతడి ప్రాణ స్నేహితుడు ఆంగ్ డోర్జీ చుల్దిమ్ షేర్పా చాలా సార్లు ఇలానే పలకరించాడు. ఇప్పటివరకు 17 సార్లు ఎవరెస్ట్ ఎక్కిన ఆంగ్ ఆ ప్రాంతానికి చేరుకోగానే విపరీతమైన గుండె కోతను అనుభవిస్తాడు. ఆ మృతదేహాలు వేకప్ కాల్ లాంటివి. ఎందుకంటే అక్కడ చావు కన్నా అలా శిలలా స్తంభించిపోవడం ఎవరికీ ఇష్టముండదు.

గ్రీన్ బూట్స్

2015లో సంభవించిన ప్రకంపనల్లో 18 మంది పర్వతారోహకులు చనిపోయారు. ఎవరెస్ట్ మీద 200 పైగా పర్వతారోహకుల మృత దేహాలున్నట్టు కొన్ని లెక్కలు. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.. 'గ్రీన్ బూట్స్' గురించి. 1996లో సంభవించిన ఓ పెను మంచు తుఫాన్ ప్రమాదంలో లఢాక్‌కు చెందిన త్సేవాంగ్ పాల్జోర్ అనే యువ సాహసి ప్రాణాలొదిలాడు. అప్పుడు ఆయన ధరించిన పచ్చరంగు నియాన్ బూట్ల పేరిటే ఆయన మృతదేహం ఉన్న చోటును గ్రీన్ బూట్స్ కేవ్‌గా పిలుస్తారు. అది 8500 మీటర్ల ఎత్తులో ఉంటుంది. అరోహణలో ఆ గుహ వద్దే పర్వతారోహకులు కాసేపు ఆగి విశ్రాంతి తీసుకుంటారు. ఓ సారి ఊహించుకోండి పక్కనే ఓ మృతదేహం అవశేషాలు అక్కడే విశ్రాంతి. ఆ ఘటన జరిగి 20 ఏళ్లు గడుస్తున్నా ఆ మృతదేహాన్ని కిందకు తరలించడం సాధ్యపడలేదు. అదే ఉత్తర దిక్కు ల్యాండ్‌మార్క్. అదే చోట 2006లో డేవిడ్ షార్ప్ అనే ఓ బ్రిటిష్ మౌంటైనీర్ చనిపోయాడు. మరణం అంచున ఉన్న షార్ప్ పరిస్థితి గురించి తెలీక 40 మంది అతణ్ని దాటుకుంటూ వెళ్లారు. కానీ ఒక్కరు కూడా సాయం చేయలేకపోయారు. ఇలా వందలాది మంది మృతదేహాలు ఎక్కడ ప్రమాదం జరిగిందో అక్కడే ఉండిపోయాయి. కొన్ని మంచులో కూరుకుపోతే మరికొన్ని పైకి కనిపిస్తూనే ఉంటాయి. తీక్షణమైన సూర్యకాంతికి అవి సన్‌బ్లీచ్‌కు గురైతే మరికొన్ని అతి శీతల గాలుల విండ్ బ్లాస్టింగ్ గురై గుర్తుపట్టలేన్నట్టు మారిపోయాయి. ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఎవరెస్ట్‌ను ఎక్కుతున్న సమయంలో (20) కన్నా దిగుతున్నపుడే (90) ఎక్కువ మరణాలు సంభవించాయి. రూట్‌ను సిద్ధం చేస్తున్నపుడు అన్నిటికన్నా అధికంగా 120 మరణాలున్నాయి. మామూలుగా 60 కిలోలుండే దేహం గడ్డకట్టుకుపోతే 160 కేజీలకు పైగా బరువుంటుంది. దీన్ని కిందకు చేర్చాలంటే 6-8 మంది బృందం అవసరం. 8000 మీటర్లు దాటాక ఈ విషయం అసాధ్యం కూడా. ఎవరెస్ట్ మీద మృతదేహాలే కాదు బోలెడంత వ్యర్థాలు కూడా పేరుకుపోయాయి. ఇప్పటి వరకు 7000 సార్ల కన్నా ఎక్కువగా ఎవరెస్ట్ అధిరోహించబడింది. 4 వేల మందికి పైగా ఎవరెస్ట్‌ను ఎక్కారు. వీరు వదిలిన వ్యర్థాలు అంటే ఆక్సిజన్ సిలిండర్లు, తిండి పదార్థాల ప్యాకేజీలు, బాటిళ్లు ఇతరత్రా వ్యర్థాలు పోగుబడి పోతున్నాయి. అపా షెర్పాతో పాటు చాలామంది, సంస్థలూ ఈ చెత్త ఏరివేతకు ఓ మిషన్ ప్రారంభించినా రోజురోజుకు పర్వతారోహకుల సంఖ్య పెరిగిపోతుండటంతో నియంత్రించలేకపోతున్నారు.

✦



యెతి అడుగు

హిమాలయ సాలీడు

శిఖర దర్శనం

- భూమ్మీద పిన్న వయస్సు పర్వతాలు హిమాలయాలైనా అవి ఏర్పడి సుమారు 6 కోట్ల ఏళ్లు కావొస్తోంది. కానీ అంతకు కోటిన్నర ఏళ్ల క్రితం ఆ ప్రాంతం సముద్ర మట్టం కన్నా దిగువన ఉండేదని వాటిపై కనిపించే ఇసుకరాతి, సున్నపు రాతి జాడల వల్ల తెలుస్తుంది.
- భారత ఉప ఖండపు భూ ఫలకం యూరేసియా భూ ఫలకంతో ఢీకొని ఇవి ఏర్పడ్డాయి. ఎవరెస్ట్ పర్వత ప్రాంతం ఏడాదికి 11 సెంటీ మీటర్ల చొప్పున పైకి తన్నుకొచ్చి ఇప్పుడీ స్థితికి చేరింది. ఇప్పటికీ పెరుగుతూనే ఉంది. 1999లో మరోసారి శాటిలైట్ కొలతల్లో 8850 మీటర్లు లేదా 29,035 అడుగులకు చేరిందని తేలింది.
- టిబెట్ వాసులు దీన్ని క్యోమోలాంగ్మాగా పిలుస్తారు. అంటే పర్వత మాత అని అర్థం. నేపాలీలు సాగరమాత అని పిలుస్తారు. అందుకే అక్కడి ప్రకృతి కేంద్రానికి సాగర్‌మాత జాతీయ పార్కుగా పేరు పెట్టారు.
- ఎవరెస్ట్ శిఖరం ఎత్తున జెట్ విమానాలు వెళు తుంటాయి. అంటే మేఘాలు దాని నడుం దగ్గర తచ్చాడతాయన్నమాట.
- మనిషి ఘనతగా చెప్పుకునే దుబాయ్‌లోని 'బుర్జ్ ఖలీఫా' ఆకాశ హర్మ్యం కన్నా ఎవరెస్ట్ ఎత్తు పది రెట్లు ఎక్కువ.
- ఏ సర్వేయర్ పేరిట అయితే 1856లో ఎవరెస్ట్‌కు పేరు పెట్టారో నిజానికి ఆయన దాన్ని చూడలేదు. బ్రిటిష్ ఇండియా సర్వేయర్ జనరల్ అయిన జార్జ్ ఎవరెస్ట్ పేరును ఈ పీక్ 15'కు పెట్టేశారు.
- భారతీయ గణితవేత్త రాధానాథ్ సిక్దార్ తొలిసారి ఎవరెస్ట్ ఎత్తుపై ఓ లెక్క కట్టారు. ఆయన లెక్కల ప్రకారం 29,002 అడుగులు. ఇది కేవలం 33 అడుగుల తేడాతో అంచనా వేసింది.
- ఎవరెస్ట్ సమ్మిట్ వద్ద చలికాలంలో మైనస 36 డిగ్రీలు, వేసవిలో మైనస్ 19 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలుంటాయి.
- ఎవరెస్ట్ పర్వతం మీద హిమాలయన్ సాలీళ్లు నివసిస్తాయి. వీటి ఉనికిని 22 వేల అడుగుల ఎత్తున కూడా గుర్తించారు. గాలికి కొట్టుకొచ్చే చిన్న కీటకాలను ఇవి భక్షిస్తూ మనగలుగుతున్నాయి. ఇవి కాక కొన్ని రకాల పక్షులు అక్కడక్కడా కనిపించాయి.



నీటిలో కచేరి

డెన్మార్క్‌కు చెందిన లైలా స్కోవ్మాండ్ ఓ సారి నీటి గిన్నెలో ఘూతిపెట్టి మాట్లాడిందట. అందులో ఏదో సంగీతం వినబడిందట. అంతే ఇక నీటిలో కచేరీ పెట్టేయాలని డిసైడైపోయింది. గిటార్‌లు, డ్రమ్ములు ఇలా అన్నింటినీ పెట్టేసి ఓ మాంచి 'ఆక్వాసోనిక్' షోను ఇచ్చేసింది. కానీ ఇది అంత తేలికగా జరిగిన విషయం కాదు. ఇలా నీటిలో ఉంటూ సంగీతాన్ని సృజించడానికి అనువైన హైడ్రోఫోన్లు, వాయిద్య పరికరాలను సిద్ధం చేసుకోవడానికి ఆమెకు పదేళ్ల కాలం పట్టింది. వినూత్నమైన సంగీత పరికరాల్ని రూపొందించడంలో గొప్ప పేరొందిన యాండీ కవటోర్టాను పిలిపించి రోటాకార్డా, క్రిస్టల్లోఫోన్, వుడ్ వాటర్ అనే 20 రకాల పరికరాల్ని తయారుచేయించుకుంది. వీటిని నీటి ట్యాంకుల్లో ఏర్పాటు చేసి కళాకారులు కూడా నీటిలో మునిగి కచేరీ మొదలెడతారు. సాధారణంగా నీటిలో శబ్దం మారిపోతుంది. మనకు బయట వినబడేలా ఉండదు. అందుకే నిపుణులైన పెర్క్యూషనిస్టలను, అకౌస్టిక్సిస్టలతో కలసి పదేళ్లు శ్రమించి తాననుకున్న జల సంగీతాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది.

క్యూబ్ ప్రపోజ్

టోంగ్ ఆవోనాన్ ఓ అమ్మాయిని ప్రేమించాడు. తన ప్రేమను ఎలా వ్యక్తీకరించాలో తెలీక ప్రశ్నార్థకంలో పడ్డాడు ఈ 27 ఏళ్ల చైనా కుర్రాడు. ఇంతలో తన చేతిలో ఉన్న రూబిక్స్ క్యూబ్‌ను చూశాడు. మంచి ఐడియా తట్టింది. అంతే రూబిక్స్ క్యూబ్‌లతో తన ప్రియురాలి పొర్ట్రెయిట్‌ను అమర్చేశాడు. నిలువు రెండున్నర మీటర్లు అడ్డం మీటరున్నరున్న ఈ బొమ్మకు 846 క్యూబ్స్ అవసరమయ్యాయి. మొత్తం పూర్తయ్యాక టోంగ్ చిత్రాన్ని చూశాక ఎవరైనా ప్రేమలో పడిపోతారన్నట్టుంది. కానీ ప్రియురాలు మాత్రం కటాక్షించలేదు. అయినా ఏ మాత్రం నెగటివ్ ఆలోచనలకు పోలేదు టోంగ్. దాన్ని చాలా సింపుల్‌గా తీసుకున్నాడు. మూడు రోజుల పాటు నిద్రాహారాలు మాని మరీ ఈ చిత్రాన్ని పూర్తి చేశాడు. ప్రేమ మాటెలా ఉన్నా ఇదో గొప్ప కళా ఖండమని నెటిజెన్లు పొగిడేస్తున్నారు. అంత గొప్ప సృజనకు కూడా కరగని ఆమెది రాతి హృదయమని కామెంట్లు పారేసుకుంటుంటే టోంగ్ ఊరుకోలేకపోయాడు. ప్లీజ్ అలా అనొద్దు నా ప్రేమ నాదే ఆమె ఇష్టం ఆమెది' అని వెనకేసుకొస్తున్నాడు. గొప్ప ప్రేమికుడే.

వింత లోకం

సైబోర్గ్ డ్యాన్సర్

మూన్ రిబాస్ భూమ్మీద ఎక్కడ భూకంపం వచ్చినా తాను కంపించిపోతుంది. యూకేకు చెందిన ఓ ప్రొఫెషనల్ మూవ్‌మెంట్ ఆర్టిస్ట్, డ్యాన్సర్ అయిన రిబాస్ సైబర్‌నేటిక్స్ సాయంతో ఇలా భూకంపాల విషయం తెలుసుకోగలుగుతోంది. తన మోచేయి కింది భాగంలో ఓ భూకంప సూచిని అమర్చుకుంది. ఆన్‌లైన్ సీస్మోగ్రాఫ్‌కు కనెక్ట్ అయ్యే ఈ అయస్కాంత సెన్సర్లు భూమ్మీద ఎక్కడ భూకంపం వచ్చినా రిబాస్ మోచేతిలో కంపనాన్ని కలిగిస్తాయి. అచ్చు మన సెల్‌ఫోన్లు వైబ్రేట్ అయితే ఎలా ఉంటుందో అలా. ఆ మధ్య నేపాల్ భూకంపం అప్పుడు ఆమె గాఢ నిద్రలో ఉందట. భూకంప తాకిడి ఎక్కువగా ఉండటంతో సెన్సర్లు తీవ్రంగా వైబ్రేట్ కావడంతో నిద్రలోంచి ఉలిక్కిపడి లేచిందట. అసలీ సెన్సర్లను ఎందుకు తన దేహంలో అమర్చుకుందంటే ఆమె డ్యాన్స్‌కు, మూవ్‌మెంట్‌కు ఉపయోగపడుతుందనే. అంతకు ముందు సైబర్‌నేటిక్స్ చేతి గ్లోవ్స్, చెవుల దిద్దుల్ని వాడింది. ఇంకా సునిశితంగా కదలికలుండాలనే ఉద్దేశంతో నిరంతరాయంగా కొనసాగే భూకంపాల్ని ఎంచుకుంది. అతి స్వల్పమైన భూప్రకంపనలు ఆమెకు చెక్కిలి గింతలు పెడతాయట. ఆమ్‌స్టర్‌డ్యామ్స్ థియేటర్ స్కూల్‌లో సైబర్‌నేటిక్స్‌ను కళల్లో ఉపయోగించడం ఎక్కువైంది. రిబాస్ నృత్య భాగస్వామి నీల్ హార్బిస్సన్ సైబోర్గ్ ఫౌండేషన్‌ను స్థాపించి ఇలాంటి వినూత్న సాంకేతికతపై ప్రచారం చేస్తున్నాడు. మనకున్న జ్ఞానేంద్రియాల పరిధిని పెంచేసే ఈ సైబర్‌నేటిక్స్ మరెన్ని వింతల్ని నిత్యజీవితాల్లోకి చొప్పిస్తాయో చూడాలి. అన్నట్టు ఇలా బాడీహ్యాక్ సాంకేతికతను వాడేవారిని సైబోర్గ్‌లంటారు.



అబ్దుల్ ఆటో ...
నడిచే ఎన్‌సైక్లోపీడియా...

ఆటో డ్రైవర్ హీరోగా చాలా సినిమాలు వచ్చాయి. వాటిలో చెడ్డ వాళ్ల పనిబట్టేందుకు ... ఆపదలో వున్నవారిని కాపాడేందుకు...రోడ్లు ఎంత రద్దీగా వున్నా ఆటోలో దూసుకెళ్తాడు హీరో. నేపథ్యంలో పాట వినిపిస్తుండగా ఇవన్నీ జరుగుతాయి. నూటికి నూరు శాతం కాకపోయినా... పది మందికీ ఉపయోగపడే పనులు చేయాలని ఆశపడే.... అలాంటి వ్యక్తి నిజ జీవితంలో కన్పిస్తే ఎలా వుంటుంది? ఆశ్చర్యపోకుండా వుండలేం. అతనే ఆటోవాలా అబ్దుల్ ఖదీర్.

బెంగళూరులో అబ్దుల్ ఖదీర్ ఆటోకు చాలా మంచి గుర్తింపు వుంది. స్కూలు పిల్లల నుంచి ఉద్యోగులు, పనిపాటలు చేసుకునేవారి వరకు అందరూ అతని ఆటోలో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతారు. అందుకు కారణాలు చాలానే. దూరం నుంచే ఆటోలో వినిపించే పాటలు ఆసక్తిని రేకెత్తిస్తాయి. దగ్గరకొచ్చాక ఆటో మీద కనిపించే బొమ్మలు, రాసిన మాటలు ఆకట్టుకుంటాయి. లోపలికెళ్లి కూర్చున్నాక... ఆటోలో అతికించిన చార్టులు, అవి చెప్పే మంచి విషయాలు ఆలోచనలు రేకెత్తిస్తాయి. అందుకే ఎవరైనా అబ్దుల్ ఆటోకు ఫ్యాన్స్ అయిపోతుంటారు.

అబ్దుల్ ట్రాఫిక్ నిబంధనలను పక్కాగా పాటిస్తాడు. బండి నడిపేటప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడడు. సిగ్నల్స్ పడిన దగ్గర నోరు విప్పుతాడంతే. అలాగని బోర్ కొట్టే అవకాశమే లేదు. ఆటో నిండా రకరకాల పేపర్లు, చార్టులు అతికించి వుంటాయి. విద్యార్థులకే కాక... జనరల్‌గా ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే అంశాలు అక్కడ ఎన్నో కనిపిస్తాయి. బాల్య వివాహాలు, వరకట్న సమస్యలను అతనెంతగా వ్యతిరేకిస్తాడో వాటిని చూస్తేనే తెలిసిపోతుంది. వరకట్న మరణాలను తెలిపే గణాంకాలు కూడా ఆటోలో వుంటాయి. బాల్య వివాహం ఏ విధంగా నేరమో చెప్పే వివరాలూ వుంటాయి. పెద్దల సూక్తులు, హెల్ప్ లైన్ నెంబర్లు, పౌరులను చైతన్య పరచే వార్తలు ఆటో నిండా కనిపిస్తాయి.

తన ఆటోలో ఎక్కిన ప్యాసింజర్లను కళ్లతోనే అంచనా వేయడంలో అబ్దుల్ సిద్ధహస్తుడు. స్కూలు పిల్లలు ఎక్కినప్పుడు 'సన్నే మున్నే బచ్చే...తేరే ముట్టీ మే క్యా హై...' వంటి దేశభక్తి గీతాలు వినిపిస్తాడు. వాళ్లకే పాటలు నచ్చుతాయో ఎలా తెలుస్తుందని అడిగితే "ఒకటి రెండు నిమిషాలు వాళ్లను చూసి... ఏరకపు సంగీతాన్ని ఇష్టపడతారో అంచనా వేస్తాను. వాటినే వినిపిస్తాను. అందుకోసం దేశభక్తి గీతాలు, పాత హిట్లు, స్ఫూర్తిదాయక గీతాలు, ఆధ్యాత్మిక పాటలు, ధర్మేంద్ర పాటలు... పెన్‌డ్రైవ్‌లో వేసుకున్నాను' అంటాడు. ఇంతకీ ధర్మేంద్ర పాటలే ఎందుకంటే...దానికి చాలా విషయాలు చెప్తాడు.

'ధర్మేంద్ర నాకు చాలా విషయాలు నేర్పాడు. సినిమాల్లో ఆయన చేసిన పాత్రలు చూసి ఎంతగానో స్ఫూర్తి పొందాను. చిన్నతనంలో నేను అంత బాగా చదివేవాణ్ణి కాదు. ఎనిమిదేళ్లప్పుడు మా నాన్న చనిపోవడంతో బడి మానేశాను. స్నేహితుడితో కలిసి ఒక సినిమా థియేటర్ బయట పెట్టిన చెరకు రసం బండి లోంచి నాలుగు గడలు దొంగతనం చేశా. అతను వెంటబడితే తప్పించుకునేందుకు థియేటర్లోకి దూరినా...చివరికి పట్టుబడ్డాం. థియేటర్లో పని చేస్తానని చెప్పా. అప్పటి నుంచి 14 ఏళ్ల పాటు చిప్స్, పేలాలు అమ్మడం లాంటి చిన్నా చితకా పనులు ఎన్నో చేశాను. అది కాక శివాజీనగర్‌లో ఒక ఎంబ్రాయిడరీ షాపులో పనిచేశాను. ఇన్ని పనులు చేసినా ఎప్పుడూ నా కల ఒక్కటే. సొంతానికి ఆటో కొనుక్కోవాలి. అంతే...'.

అతని ఆటో టాప్ వంక చూస్తే... సూర్యచంద్రులు, నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు...టీవీ సీరియళ్లలో కనిపించే కార్టూన్ పాత్రలు డజన్లకొద్దీ కనిపించి ప్రయాణికులను సంతోషపెడతాయి. మరో వైపు గాంధీజీ జీవిత ఘట్టాలు బాల్యం నుంచి వరుసగా కనిపించి చరిత్రను గుర్తు చేస్తాయి. ఇంకో వైపు వరకట్న హత్యలకు సంబంధించిన అంకెలు ఓ విచారపు నిట్టూర్పుకు కారణమౌతాయి. ఎందుకివంటే 'వరకట్నం వల్ల ఎంతో మంది బాధలు పడుతున్నారు. భర్త అనేవాడు...కట్నం తీసుకోకుండా భార్యాపిల్లలను చూసుకోగలగాలి' అంటాడు కూసింత సిగ్గు పడుతూ. తనకు



కాబోయే భార్యకోసం చీర, స్వచ్ఛమైన నేతి లడ్డూలు కొనడానికి డబ్బు పోగు చేస్తున్నాడు ప్రేమగా.

అంతేకాక అబ్దుల్ ఆటోలో మొబైల్ చార్జర్, ప్రాథమిక చికిత్సా సామగ్రి, ఒక సీసా మంచినీళ్లు కూడా వుంటాయి. పొగ, మద్యపానాన్ని మానమని చెప్పే వాక్యాలూ ఆటోలో కనిపిస్తాయి. బాలికలను చదివించడం ఎంత అవసరమో చెప్పే చార్టులూ పలుకరిస్తాయి. అన్నట్టు మంచి మార్కులు తెచ్చుకున్న చిన్నారులకు చిన్న చిన్న బహుమానాలు కూడా ఇస్తుంటాడు. ఈసారి స్కూలు బ్యాగులు ఇద్దామని ఆలోచిస్తున్నాడు. ఇదంతా ఎందుకంటే...నేనెటూ చదువుకోలేకపోయాను. అందుకే పిల్లలంతా బాగా చదువుకోవాలని నా కోరిక అంటాడు చిరునవ్వుతో. అన్నట్టు.. నిజాయితీ విషయంలో అబ్దుల్‌కు పేరు పెట్టడానికి లేదు. తన ఆటోలో ప్యాసింజర్లు మర్చిపోయిన ఫోన్లు, నగలు, నగదు వంటి విలువైన వస్తువులను తిరిగి వారికి చేర్చుతుంటాడు. అందుకే అబ్దుల్ ఆటోను అందరూ ఇష్టపడతారు. ✦

మనసెటంటే అటే..!

కొందరికి తమ ఇల్లంటే మహా ఇష్టం. మరికొందరు సొంత ఊరిపేరు వింటే పులకరించిపోతుంటారు. ఐతే వీళ్లు మాత్రం వాళ్ల హృదయం ఎక్కడికి పరుగు తీస్తే అక్కడికల్లా చేరుకుంటూ ఆ ప్రదేశాన్నే తమ ఇల్లు, ఊరు కంటే ఎక్కువగా అభిమానిస్తుంటారు. మనసును కట్టిపడేసే ప్రాంతాలన్నీ చుట్టేయడమంటే వీరికి అంతిష్టం మరి! ఇక చేరుకున్న ప్రతి ప్రదేశంలో అందమైన దృశ్యాలతోపాటు కొన్ని జంతువుల విలక్షణ దృశ్యాలని అందంగా కెమేరాల్లో బంధించి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌చేస్తుంటారు. శరీరానికి విశ్రాంతి కావాలంటే ఇంట్లో ఓ రెండు మూడు గంటలు గడిపేస్తే సరిపోతుంది. అదే మనసు విశ్రాంతిని కోరుకుంటే? ఇంటిపట్టునే కూర్చోకుండా ప్రపంచాన్ని చుట్టిరావాలనేది వీళ్ల థియరీ!

ఇంతకీ ఇదంతా ఎవరి గురించనేగా మీ సందేహం. రొటీన్ లైఫ్‌కి కొన్ని వేల మైళ్ల దూరం ప్రయాణించి, కొత్త అనుభవాల్ని పొందిన ఓ జంట చానెల్, స్టీవోల గురించి. వీరి పరిచయం కూడా పర్యటనలకు అనువుగా వుండే వసంత కాలంలోనే మొదలైంది. వారి మాటలు, అడుగులు, సంభాషణలు అన్నీ చూసే ప్రదేశాల దిశగానే కొనసాగాయి. కొందరి నోటి వెంట 'లేదు, కాదు' అనే మాటలు అరుదుగా వినిపిస్తుంటాయి. స్టీవో కూడా 'ఎస్ మ్యాన్ థియరీ'ని పాటించేస్తూ అన్నిటికి వెంటనే 'ఎస్' చెప్పేస్తుంటాడు. ఏ విషయానికైనా ఎస్ చెప్పే స్టీవ్‌ని చూడగానే 'ఎస్ మ్యాన్' సినిమాలో అన్నిటికి 'ఎస్' చెబుతూ తలూపే జిమ్‌క్యారీ గుర్తొచ్చాడట చానెల్‌కి. స్టీవోలోని ఈ ప్రత్యేక లక్షణం చానెల్‌ని అమితంగా ఆకట్టుకుంది. అంతే కాదు అది తనకి ఓ కొత్త ప్రేరణనిచ్చింది. 'లేదు' అనే మాట చెప్పడాన్ని తగ్గించుకున్న చానెల్ కొత్త అలవాటు స్టీవోతో కలిసి ఎన్నో కొత్త ప్రదేశాల్లో అడుగుపెట్టేలా చేసింది. అది తన జీవిత మజిలీలో స్టీవో లాంటి ఎందరో మంచి వ్యక్తులనూ పరిచయం చేసింది. ప్రకటన, బ్రాండింగ్ రంగాల్లో పదిహేనేళ్ల సుదీర్ఘ పయనంతో అప్పటికే వారు స్థిరపడ్డారు. ఖరీదైన కార్లు, చక్కటి ఇల్లు, కుటుంబసభ్యులు, మిత్రులతో జీవితం ఎంతో విలాస వంతంగా గడిచి పోతోంది. చాలా మంది ప్రపంచాన్ని చుట్టొచ్చే టూర్‌లంటే ఇష్టపడుతుంటారు. చానెల్ కార్టెల్, స్టీవో డ్రిన్‌మెర్జెర్ వాళ్ల తీపి కలల్ని నిజంచేసుకునే ప్రయాణం మొదలు పెట్టారు. అందుకోసం అప్పటివరకు వాళ్లు చేస్తున్న ఉద్యోగాల్ని కూడా వదిలేసి సాహసయాత్రల బాటపట్టారు చానెల్, స్టీవోలు. ఇద్దరూ అడ్వర్‌టైజింగ్ రంగంలో దిట్టలు. స్టీవో దక్షిణాఫ్రికాలోని జియో పబ్లిక్ మ్యూజిక్ ట్రూప్‌తో కలిసి పనిచేసేవాడు. చానెల్ ఒక క్రియేటివ్ డైరెక్టర్. ఆఫ్రికాలోని సెరెబ్రా వాణిజ్య సంస్థలో ఆర్ట్ డైరెక్టర్‌గా 15 ఏళ్లు అనుభవాన్ని గడించింది. అడ్వర్‌టైజింగ్, మార్కెటింగ్ రంగాల్లోనూ అనుభవమున్న వీళ్లిద్దరూ పదిహేనేళ్ల పాటు క్రియేటివ్ ఆర్టిస్టులుగా వృత్తిలో ఒడిదొడుకుల్ని ఎదుర్కొని నిలబడగలగడం చిన్న విషయమేంకాదు.. మంచి సంస్థల్లో ఉద్యోగాలు పొందినా ఏళ్లతరబడి ఒకే పనిచేయడం విసుగనిపించింది ఇద్దరికి. క్రియేటివిటీకి పదును పెట్టేందుకు కొత్త ప్రపంచంలోకి అడుగేయాలనుకున్నారు చానెల్, స్టీవోలు. 2015 మార్చి 2న ఉద్యోగాలకి సెలవు పలికి ప్రపంచటూర్‌కి సిద్ధమయ్యారు. టూర్‌లో ఎదురైన వింత సంఘటనలు, ఆశ్చర్యాన్ని గొలిపే చిత్రాలతో తమ వెబ్‌సైట్‌ని, ఇన్‌స్టాగ్రామ్‌ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటారు. ఇంటి నుంచి వాళ్లు ప్రయాణం చేసిన దూరాన్ని ఒక చిన్న బోర్డు మీద రాసి ఉంచుతారు. కొన్ని మైళ్లు ప్రయాణం చేసిన తర్వాత ఇలా బోర్డుపై వాళ్ల ప్రయాణించిన దూరాన్ని వేయడం ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంటుందంటారు చానెల్. ప్రపంచాన్ని చుట్టిరావాలనే ఆలోచన ఏర్పడింది మాత్రం 2014లోనే. ఆఫ్రికాలో జరిగిన "డిజైన్ ఇన్‌దాబ" సమావేశాల సందర్భంగా స్టీఫెన్ శాగ్‌మిస్టర్ "టైమ్ ఆఫ్" థియరీపై చేసిన ప్రసంగం వారి కొత్త ఆలోచనలకి ప్రేరణనిచ్చింది. వాళ్లకేం కావాలో అప్పుడే అర్థమైంది. తమ మిగిలిన



జీవితాన్ని వృథా చేయకుండా ఏడాది పొడవునా ఒక సుధీర్ఘయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారిద్దరూ. సమాజం చెప్పిన విధంగా కాకుండా తమకంటూ ఒక సొంత అభిప్రాయంతో జీవితంలో మంచి అనుభవం, అనుభూతి మిగిలేలా యాత్రను కొనసాగించాలనుకున్నారు. టూర్లకి సంబంధించి కొత్త ప్రయోగాలు చేయడానికి ఇష్టపడేవాడు స్టీవో. ఇతర సంస్కృతులు, అనుభవాలు, భాషలతోపాటు అనేకమందితో మమేకమవ్వడానికి ఇదే మంచి సమయంగా భావించింది చానెల్. ఇగ్లూ ఇళ్లలో గడపడం, అలాస్కా అంచుకు చేరుకుని చేపలు పట్టడం, బెర్లిన్, కోపెన్‌హెగెన్ లాంటి డిజైనర్ నగరాలని చుట్టిరావాలనే కోరికతో వారి తొలి అడుగులు అటువైపుగానే సాగాయి. కొన్ని సార్లు పర్యటనలో ముందుగా బుక్ చేసుకున్న హోటల్స్, రెస్టారెంట్స్‌లో బసచేస్తే మరికొన్ని సందర్భాల్లో ఆహారం, వసతి కోసం అక్కడే పనిచేయాల్సొచ్చేది.

వేలమైళ్ల గురుతులు

నాలుగు వారాలు నార్వేలో ఉండేందుకు చెక్క ఇంటిని సొంతంగా నిర్మించుకున్నారు. విలాసవంతమైన జీవితంతో పాటు ఒక్కోసారి సామాన్య జీవనాన్నీ చవిచూడాల్సొచ్చేది. గ్రీస్‌లోని 'ఏథెన్స్ పోరస్'ల మధ్య బోటు ప్రయాణాలు, నార్వే వీధుల్ని కలియతిరుగుతూ వానలో వేసిన అడుగులు, మండే ఎండలో ఆస్ట్రేలియాలోని హాల్‌స్టాట్ నదీతీరంలో సేదతీరిన సమయాలు వారి జీవితంలో మధురానుభూతులుగా మిగిలిపోయాయి. స్వీడన్‌లోని అడవుల్లో చానెల్, స్టీవోల ప్రయాణం మరింత ఉచ్చుకతతో సాగింది. కాల్సెడెట్‌లోని క్యాంప్‌సైట్‌లలో విద్యుత్‌ని అందించే హుకప్స్ కొత్త అనుభవాన్ని అందించాయి. ఒక్కో ప్రదేశంలో ఒక్కో వింత అనుభూతితోపాటు వారు ప్రయాణించిన దూరాలు వేల మైళ్లుగా నమోదవుతున్నాయి.

జంతువుల ఫోజులు

వివిధ దేశాల్లో అందమైన ప్రదేశాలను తమ కెమెరాల్లో చిత్రీకరిస్తున్న చానెల్, స్టీవోలకి ఆ ప్రాంతాలకి చెందిన జంతువులు ఆకర్షణీయంగా కనిపించేవి. కొన్ని భయంతో బెరుకుగా పారిపోతే మరికొన్ని మేమూ ఫోటో ఫోజ్ ఇవ్వగలమంటూ కెమెరా ముందు నిలబడిపోయేవి. దాదాపు 31 దేశాల్లోని 100కు పైగా నగరాలని చుట్టొచ్చిన స్టీవో, చానెల్ ప్రయాణించిన ప్రతి ప్రాంతంలో అక్కడ పేరొందిన ప్రదేశాలతో పాటు తమ చేతుల్లో ఒదిగిపోయే కొన్ని జంతువుల్ని ఫోటో ఫ్రేముల్లో బంధించారు. వాటిలో అన్నీ ఫోటోజెనిక్ కాకపోయినా ప్రేమగా దగ్గరకొచ్చే జంతువులు కొన్ని, కెమేరా ఆన్ చేయగానే తమ తమ స్టైల్‌లో నిలబడిపోయే జంతువులు మరికొన్ని. ఎక్కువ బొచ్చు కలిగి ఉండే హైల్యాండ్ ఆవులు, చిన్న పరిణామంలో ఉండే అల్‌పాకస్‌లు, చిన్న శరీర పరిమాణం పెద్ద కళ్లతో చిగురాకుల్ని లాగించేస్తున్న లూమర్‌లు వీరికి ఆస్ట్రేలియాలో తారసపడ్డ జంతువులు. చూడ్డానికి వింతగా అనిపించినా ఇవి చనువుగా దగ్గరకి రావడంతో కెమేరా క్లిక్‌మనిపించాడు స్టీవో. ఇక స్వీడన్‌లోని పచ్చిక బయళ్లలో ఎంతో వేగంగా పరిగెడు తుంటాయి కుందేలు పిల్లలు. అందంగా బుజ్జిగా ఉండే వీటి ఫోటోలు తీసుకోడానికి చాలా సమయమే పట్టింది ఛానెల్‌కి. పచ్చిక బయళ్ల వెంట వాటి కోసం పరుగులు తీసినా కొంత సేపటికి ఆహారం తీసుకుంటూ కుదురుగా ఫోటో ఫోజ్ ఇచ్చింది ఓ ఆస్ట్రేలియన్ బన్నీ. నోటివెంట లాలాజలాన్ని కార్చే బుల్‌డాగ్ ఆస్ట్రేలియాలో పేరొందిన జాతి శునకాలు. వేసవి ఎండకి నీళ్లని గుటకేస్తూనే ఓ బుల్‌డాగ్ స్టీవ్ కెమెరాకి స్టిల్స్ ఇచ్చింది.



సాల్జ్‌బర్గ్‌లో ఒక మేక. తన ఒంటి పన్నుతో ఫోటో తీయించుకోడానికి రెడీ అయితే ఇటలీ గుర్రం పెద్దగా నోరు తెరిచి కెమేరాకి అడ్డుపడింది. పెంపుడు జంతువులా ఎంతో చనువుని ప్రదర్శిస్తూ ఓ జింక పిల్ల బెరుకు లేకుండా కెమేరాకి దగ్గరగా ఫోజిస్తే, తల్లకిందులుగా నిద్రపోయే ఫోజ్ పెట్టింది జోహాన్స్‌బర్గ్‌లో ఓ మార్జాలం. ఇలా ఒక్కో జంతువు ఒక్కోలా ఫోటోలకి ఫోజిచ్చి స్టీవ్, ఛానెల్‌కి సరికొత్త ఆనందాన్నిచ్చాయి. మనుషులేకాదు మూగజీవాలు కూడా ఫోటో ఫోజివ్వడానికి తెగ సరదా పడతాయనేది ప్రపంచ టూర్ చేసొచ్చిన చానెల్, స్టీవ్‌ల స్టేట్‌మెంట్. క్రియేటివ్ డైరెక్టర్‌గా, రచయిత గానే కాకుండా ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీల్లో ఎక్స్‌పర్ట్ అయిన చానెల్ తన మూగజీవాలతో ఒక కొత్తబంధాన్ని ఏర్పరచుకున్నారు. తమ టూర్‌లో జంతువులతో సన్నిహితంగా ఉండటంతో వాటి సున్నిత స్వభావాన్ని తేలిగ్గా అర్థంచేసుకున్న చానెల్ జంతు సంబంధిత ఉత్పత్తులు, ఆహారాన్ని తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. స్టీవోతో కలిసి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగమవుతూ, దక్షిణాఫ్రికాలో ప్రతి ఏటా నిర్వహించే 'ఇన్‌దాబా'కి ప్రస్తుతం ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు చానెల్. సామాజిక మధ్యమాల్లో పర్యాటకులకు ప్రేరణనిచ్చే వివిధ అంశాలతోపాటు తమ టూర్ అనుభూతులను ఎప్పటికప్పుడు పొందుపరుస్తున్నారు చానెల్ స్టీవోలు.

- అద్దేపల్లి శర్వాణి

విలువైన జ్ఞాపకాలు

'వట్టి మాటలు కట్టిపెట్టోయ్ - గట్టి మేల్ తలపెట్టవోయ్
పూని ఏదైనను ఒక మేల్ కూర్చి జనులకు చూపవోయ్'

మహాకవి గురజాడ అప్పారావు గారు చెప్పిన విధంగా సాగింది.. దాదాపు ఏడు దశాబ్దాలపాటు మహిళల సాధికారత కోసం అలుపెరుగని కృషి చేసిన మహిళా మణి నాగళ్ల రాజేశ్వరమ్మ జీవితం. ఆమె కమ్యూనిస్టు కనుక ఇంత కృషి చేసినా పద్మశ్రీనో.. పద్మవిభూషణో వరించలేదు. పాఠ్య పుస్తకంలో పాఠ్యాంశమూ కాలేదు. అవి రావాలని ఆమె కోరుకోనూ లేదు. ఐదో తరగతి మాత్రమే చదువుకున్న ఆ గ్రామీణ సాధారణ మహిళను.. ఆంధ్ర విశ్వవిద్యాయలంలో మహిళా సాధికారతపై ప్రసంగించడానికి ఆహ్వానించడమూ.. ఆ సమావేశానికి హాజరైన మేధావులు, ప్రొఫెసర్లు ఆమె ప్రసంగానికి ఆశ్చర్యచకితులు కావడమూ.. చిన్నవిషయం కాదు. ఆనాటి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖుడు (శాసనసభ మాజీ స్పీకర్) అయ్యదేవర కాళేశ్వరరావు.. "అసెంబ్లీలో సవాళ్లు వేయడం కాదు.. కాటూరు వెళ్లి ఆ కమ్యూనిస్టు రాజేశ్వరమ్మతో పోటీ పడి వాదించి రండి చూద్దాం" అన్నాడట అప్పటి ఎమ్మెల్యేలతో. రాజేశ్వరమ్మగారి ప్రాధాన్యతను గురించి చెప్పాలంటే ఈ రెండు ఉదాహరణలు చాలనుకుంటున్నాను. మహిళా ఉద్యమాల్లోనూ, కమ్యూనిస్టు పార్టీలోనూ ఆమె చేసిన కృషిపై భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కృష్ణా జిల్లా కమిటీ ఓ చక్కటి పుస్తకం ప్రచురించింది. తన మహిళా ఉద్యమ పథం గురించి రాజేశ్వరమ్మగారు అప్పుడప్పుడు డైరీల్లో రాసుకున్న జ్ఞాపకాల ఆధారంగా.. వివిధ సందర్భాల్లో ఆమెతో కలిసి పనిచేసిన నేతలు తమ అనుభవాలను వ్యాసాలుగా రాసి ప్రచురించిన పుస్తకం అది. 1930 కాలం నాటి నుంచి నేటి వరకూ మహిళా స్థితిగతులు తెలుసుకోవడానికి రేఖా మాత్రంగా తోడ్పడుతుందీ పుస్తకం. ప్రస్తుతం ఆమె నూరవ పడిలో ఉన్నారు. 1917లో జన్మించిన ఆమె నాటి సమాజంలో మహిళా పరిస్థితులు ఎలా ఉండేవీ.. వాటిని

నా జ్ఞాపకాలు (నాగళ్ల రాజేశ్వరమ్మ)
ప్రచురణ : ఐద్వా కృష్ణా జిల్లా కమిటీ
పేజీలు 100; వెల రూ.50
ప్రతులకు : ఐద్వా రాష్ట్ర కార్యాలయం, కల్పన ప్రింట్స్ ఎదుట, కృష్ణలంక, విజయవాడ-13

చక్కదిద్దడానికి తనను ప్రేరేపించి ముందుకు నడిపిన సిద్ధాంతమేదీ.. సాంప్రదాయ కుటుంబం నుంచి వచ్చిన తాను మహిళలను చైతన్యపరచడానికి ఎలా కార్యోన్ముఖం అయ్యిందీ.. అందులో ఎదురైన కష్టాలు.. నష్టాలు.. జైలు జీవితం.. ప్రస్తుత వ్యవస్థలో మహిళ స్థానం ఎలా ఉందీ వంటి విషయాలన్నీ ఆ పుస్తకంలో చదువుకోవచ్చు. ఇందులో బివి రాఘవులు, కొండపల్లి కోటేశ్వరమ్మ, మల్లు స్వరాజ్యం, పుణ్యవతి వంటి అనేక మంది ప్రముఖులు రాసిన వ్యాసాలు కూడా చదువుకోవచ్చు.

- ఉష్ణ

కొత్త పుస్తకాలు

చారిత్రక సమీక్ష

1864 నుండి **1872** వరకు మనుగడ సాగించిన మొదటి ఇంటర్నేషనల్ చరిత్రను సమీక్షిస్తూ మార్సెల్లో మస్తో రచించిన మొదటి ఇంటర్నేషనల్ చారిత్రక సమీక్ష పుస్తకాన్ని సమీక్ష ప్రచురణ సంస్థ తెలుగులో ప్రచురించింది. మొదటి ఇంటర్నేషనల్‌ను 1864లో ఏర్పాటు చేశారు. పరస్పరాశ్రయవాదులు, అరాచకుల నుండి ఊహాజనిత సోషలిస్టులు, మార్క్సిస్టు దృక్పథంతో వర్గ ప్రాతిపదికపై కార్మికవర్గాన్ని సమీకరించి, దోపిడీ వ్యవస్థను కూలదోయాలనే వారి వరకు వివిధ రకాలైన అభిప్రాయాలున్న వారు మొదటి ఇంటర్నేషనల్ ఏర్పాటులో భాగస్వాములయ్యారు. ఇంటర్నేషనల్‌ను అభివృద్ధి చేయటంలో మార్క్స్, ఎంగెల్స్‌లు ప్రముఖ పాత్ర నిర్వహించారు. కార్మికవర్గాన్ని ఐక్యం చేయటం, పోరాటాలను తీవ్రం చేయటం కోసం ఇంటర్నేషనల్ కృషి చేసింది. ఏర్పడిన తర్వాత అనతి కాలంలోనే యూరప్ ఖండంలోని దేశాలకు, అమెరికాకు వ్యాపించింది. కార్మిక వర్గాన్ని ఐక్యం చేయటంతో పాటు కార్మిక వర్గ భావజాలానికి వ్యతిరేకంగా ఉన్న వివిధ రకాల సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాటం చేసింది. ఇంటర్నేషనల్‌లో ప్రౌధాన్ అనుయాయులు

మొదటి ఇంటర్నేషనల్: చారిత్రక సమీక్ష
రచయిత: మార్సెల్లో మస్తో
పేజీలు: 104/-
వెల: 50/-
ప్రతులకు: కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం భవనం, విజయవాడ

అరాచకవాదం, పరస్పరాధారితవాదాలను వ్యాప్తిచేయటానికి ప్రయత్నించారు. ఉత్పత్తి సహకార సంఘాలు, సెంట్రల్ పీపుల్స్ బ్యాంకును ఏర్పాటు చేయటం ద్వారా కార్మిక వర్గాన్ని విముక్తి చేయవచ్చునని వీరు వాదించారు. ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేయటాన్ని, సమ్మెలను వ్యతిరేకించారు. బకునిన్ అరాచకవాదం కార్మికవర్గ ఐక్యత, అవగాహనలను ప్రభావితం చేశాయి. రాజ్యాన్ని కూలదోయటమే కార్మికవర్గ కర్తవ్యమని, ఏ విధమైన రాజ్యం ఉన్నా తిరిగి నిరంకుశత్వాన్ని అమలు చేయటానికి ప్రయత్నం చేస్తారని, కాబట్టి విప్లవ లక్ష్యం రాజ్యాన్ని రద్దు చేయటంగా ఉండాలని బకునిన్ వాదించారు. ఇది విప్లవానంతరం కార్మికవర్గాన్ని నిరాయుధం చేసి, అధికారం నుండి కూలదోయబడిన బూర్జువా వర్గం తిరిగి సునాయాసంగా అధికారాన్ని స్వాధీనం చేసుకోవటానికి, మొత్తంగా దోపిడీ వర్గాల పాలనకు ఎటువంటి ప్రమాదం రాకుండా చేయటానికి దారితీస్తుంది. కాబట్టి ఈ అరాచకమైన బకునిన్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా మార్క్స్,ఎంగెల్స్ తీవ్రంగా పోరాడారు. ఇంటర్నేషనల్ ఏర్పడిన తరాత్వ వివిధ దేశాలలో జరుగుతున్న కార్మికవర్గ పోరాటాలకు మద్దతును అందజేసింది. పోరాటాలకు నైతికమద్దతుతో పాటు, సాధ్యమైన మేరకు ఆర్థిక సహాయం చేయటానికి కూడా ప్రయత్నించింది. సమ్మెలు చేస్తున్న కార్మికులకు సహాయంగా సమ్మెలు జరుగుతున్న దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా నిధులు వసూలు చేయటం ద్వారా పోరాటాలను తీవ్రం చేయటానికి ప్రయత్నించారు. ఈ క్రమంలోనే పోరాటాల కేంద్రంగా ఉన్న ఫ్రాన్స్‌లో పారిస్ కమ్యూన్ ఏర్పాటు కావటం, వివిధ దేశాల పెట్టుబడిదారులు ఏకమై పారిస్ కమ్యూన్‌ను కూల్చివేయటం, అనంతర కాలంలో వివిధ కారణాలతో క్రమంగా ఇంటర్నేషనల్ బలహీనపడటాన్ని గురించి కూడా ఈ పుస్తకంలో వివరించారు.

- ఎ. కోటిరెడ్డి

ప్రపంచ శాంతి పరిరక్షణ దళంలో కొనసాగుతూ ప్రాణాలు కోల్పోయిన అమరుల ధైర్యానికి, అంకితభావానికి, నైపుణ్యానికి నివాళి అర్పించేందుకు ప్రపంచ శాంతి పరిరక్షణా దినాన్ని జరుపుకుంటారు.

ప్రస్తుతం పరిరక్షణ దళాల్లో ముందున్న సైప్రస్ మొదటి మహిళా శాంతి పరిరక్షక దళ కమాండర్ క్రిస్టిన్

రష్యాలో 30శాతం పౌరులకి మహిళా దళాలే రక్షణకల్పిస్తున్నాయి. వీరిలో 10శాతం పోలీసు, 3శాతం సైన్యం నుంచి వచ్చిన వారే

1948లో ఐరాస శాంతి పరిరక్షణ దళం ప్రారంభమైంది అప్పటి నుంచి దాదాపు 3000 మంది శాంతి పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయారు.



ప్రపంచ శాంతి దళాల దినోత్సవం సందర్భంగా..

తరచూ గొడవలతో అస్థిరంగా, ప్రమాదకరంగా ఉండే ప్రాంతాల్లో ఘర్షణల్లో గాయపడిన వారికి సాయం అందించేందుకు, సంఘర్షణలను సద్దుమణిగేలా చేసేందుకు శాంతి పరిరక్షకులు కృషిచేస్తుంటారు.

భారత దేశం ఇప్పటివరకు వివిధ శాంతి పరిరక్షణా కార్యక్రమాల్లో భాగంగా ఐరాసకు ఒక మిలిటరీ సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ ఆర్ కే మెహతా, ఒక డిప్యూటి సైనిక సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ అభిజిత్ గుహా, 14 ఫోర్స్ సేనాధిపతులను అనేక మంది పోలీస్ కమిషనర్లను అందించింది.

శాంతి పరిరక్షణలో భాగంగా ఐరాస మిషన్‌కి తొలి మహిళా పోలీస్ సలహాదారుగా కిరణ్ బేడి భారత్ నుండి ఎంపికయ్యారు.

ప్రపంచ శాంతి, సామరస్యాన్ని పెంపొందించే దిశగా పనిచేస్తున్న భారతీయ సైనికుల్లో 159 మంది పోరాడి తమ ప్రాణాల్ని త్యాగం చేశారు.

ఐరాస శాంతి పరిరక్షణా దళానికి మొత్తం 114 దేశాలు తమ దేశపు సైనిక, పోలీస్ శాఖల సిబ్బందిని నియమించాయి.

ఇప్పటి వరకు భారత దేశం దాదాపు 1 లక్షా 60 వేల సేనతో మొత్తం 43 శాంతి పరిరక్షణా కార్యక్రమాల్లో భాగమైంది.



కాంగో డెమోక్రటిక్ రిపబ్లిక్‌లో రష్యా స్థిరీకరణ మిషన్‌తో పనిచేసిన లాన్స్ నాయక్ నంద రామ్, దక్షిణ సుడాన్‌లో పనిచేసిన రాజు జోసెఫ్‌లకు డాగ్ హమ్మర్‌స్జోల్డ్ మెడల్‌ని వారి మరణానంతరం 2015 మే 29 ప్రపంచ శాంతి పరిరక్షణా దినోత్సవం రోజు ప్రకటించారు. మొత్తం 126మంది పోలీస్, పౌర సిబ్బంది శాంతి పరిరక్షణలో మరణానంతరం అందుకునే ఈ అవార్డుకు భారతదేశానికి చెందిన ఇద్దరు సైనికులు ఎంపికవ్వడం విశేషం.

ప్రపంచ శాంతి పరిరక్షక దళాలను 'బ్లూ హెల్మెట్స్" అంటారు. ప్రపంచ శాంతికి చిహ్నంగా ఈ దళాలు నీలి రంగు టోపీలను ధరించడం వల్ల ఈ పేరొచ్చింది.

కృషి ఉంటే మనుషులు రుషులౌతారు మహాపురుషులౌతారు.. అన్నాడు ఓ కవి. రుషులు మహా పురుషుల మాటేమో గానీ కృషిని నమ్ముకొని ఓ యువకుడు తన కుటుంబంతోపాటు కొన్ని కుటుంబాలకు మంచినీటి సమస్యను తొలగించిన విజయ గాథ ఒకటి చూద్దాం. దళితులనే కారణంగా అతడి భార్యను అగ్ర కులపోళ్ల బావి నుంచి నీళ్లు తోడనీయకుండా అవమానిస్తే.. ఆ యువకుడు తానే ఓ బావి తవ్వేసి భార్య గౌరవాన్ని నిలబెట్టాడు.

భార్య కోసం బావి తవ్వాడు

ఇది తా మహారాష్ట్రలోని కలంబేశ్వర్ అనే గ్రామంలో జరిగింది. ఈ ఘనత సాధించిన యువకుడు బాపూరావ్ తాజ్నే. నలభై రోజుల పాటు శ్రమించి 15 అడుగుల లోతున్న బావిని ఒంటి చేత్తో తవ్వేశాడా యువకుడు. సాధారణంగా ఒక బావి తవ్వటానికి నలుగురు లేదా అయిదుగురు మనుషుల అవసరం పడుతుంది. తాజ్నే గ్రామంలోని దళితవాడకు చెందిన ఒక రోజువారి కూలీ. దళితుల పట్ల అక్కడి అగ్రకులాల వారి వ్యవహారం ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తాజ్నే భార్య సంగీత.మంచినీటి కోసం గ్రామంలోని బావి వద్దకు వెళ్ళింది. ఆ బావి యజమాని ఆమెకు నీళ్ళు ఇవ్వకపోగా అవమానించి దూరంగా తొలగిపొమ్మని ఆదేశించాడు. అసలే మహారాష్ట్రలో నీటి కటకటతో అల్లాడుతున్నప్పుడు ఇలాంటి ఘటన జరగటంతో భార్యకు జరిగిన పరాభవానికి కంపితుడైన తాజ్నే ఎలాగైనా సరే భార్య కోసం ఓ బావి తవ్వాలని సంకల్పించాడు. అలా చేస్తే ఇటువంటి అవమానాలకు తావుండదని ఆమె గౌరవాన్ని నిలబెట్టొచ్చని అనుకున్నాడు.

పక్కనే ఉన్న మాలేగావ్ నుంచి తనకు కావాల్సిన పనిముట్లను తెచ్చుకొని రోజుకు 6 గంటల చొప్పున కేటాయించి పని ప్రారంభించాడు. అప్పటికే గ్రామంలోని మూడు బావులు ఎండిపోవడంతో తోటి గ్రామస్థులు అతనిదంతా వృథా ప్రయాస అని నిరుత్సాహపరిచారు. చివరికి అతని భార్య కూడా ఎక్కడ నవ్వుల పాలు కావాల్సి వస్తుందో అని సాయపడటానికి వెనుకాడింది. కానీ ఆయన మాత్రం పట్టు విడవకుండా ప్రయత్నం చేసి చివరికి నలభయ్యో రోజున నీటిని కళ్ళజూశాడు. 15 అడుగుల లోతు 6 అడుగుల వెడల్పు ఉన్న ఈ బావి అందరి దాహం తీర్చడానికి సిద్ధంగా ఉంది. తాజ్నే భార్యతో పాటు తన తోటి దళితులంతా బావినుండి నీరు తోడుకోవటానికి సంతోషంగా అంగీకరించారు.

ఇంతకు ముందు నీటి కోసం దళిత వాడ నుంచి గ్రామంలోకి ఒక కిలోమీటరు దూరం వెళ్ళవెలసి వచ్చేది. ఒక్కోసారి అవమానాలు కూడా సహించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు అలా కాదు. రోజులో ఎప్పుడైనా నీరు తెచ్చుకొనే అవకాశం ఉంది. అందుకుగాను తాజ్నేకి నిజంగా కృతజ్ఞతలు చెప్పుకోవాలి అంటారు వారి పక్కింటి గృహిణి జయశ్రీ. తన భార్య పట్ల కఠినంగా వ్యవహరించిన వ్యక్తి పేరు చెప్పటానికి తాజ్నే నిరాకరించారు. "మేము పేదవాళ్ళం పైగా దళితులం. అందుకే అతను అలా అవమానించాడు. ఈ సంఘటన జరిగినపుడు ఇంటికి వచ్చాక నేను ఏడ్చినంత పనైంది. ఆ రోజే ఎవరి ముందు నీళ్ళ కోసం చేతులు చాచకూడదని నిర్ణయించుకున్నాను. అప్పట్లో నేను అనుభవించిన బాధ చెప్పేందుకు మాటల్లేవు. నేను కోరుకుందల్లా ఒకటే. నా ప్రాంతం వారికి నీరు అందించాలి. అలా చేస్తే నీళ్ళను అడుక్కునే అవసరం ఉండదు." అని చెప్పుకొచ్చాడు తాజ్నే. ఇపుడు తాజ్నేను అందరూ హీరోలా చూస్తున్నారు. బావిలో నీటి చుక్క పడే వరకు భర్తకు సాయపడనందుకు ఎంతో పశ్చాత్తాపడుతోంది ఇప్పుడు సంగీత. ప్రస్తుతం తాజ్నే ఇద్దరు పిల్లలు మినహా పూర్తి కుటుంబం ఆ బావిని ఇంకొంచెం తవ్వేందుకు సహాయపడుతోంది. బావి లోతు మరో ఐదు అడుగులు వెడల్పు మరో రెండు అడుగులు పెంచాలనేది తాజ్నే సంకల్పం. చుట్టు పక్కల వారు కూడా చేయి కలుపుతారని తాజ్నే చెప్పాడు. ఏదేమైనా తాజ్నేలా మరొకరు ఇలా ప్రత్యేక బావి తవ్వుకునే దారుణ కుల వివక్ష రోజులు పోవాలని కోరుకుందాం.

-ఎస్.నాగ శిరీష

నాక్కొంచెం జ్ఞానాన్నివ్వండి..!!

నాక్కొంచెం జ్ఞానాన్నివ్వండి
నే అజ్ఞానంలో వున్నాను
పుట్టేటప్పుడు ఏమీ లేదు
పోయేటప్పుడు తీసుకుపోయేదేమీ
లేదన్నవారే
ఆస్తులు పోగు చేసుకుంటున్నారు
ఎలా అర్థం చేసుకోవాలో
నా కర్థం కావట్లేదు
నాక్కొంచెం జ్ఞానానివ్వండి
నే అజ్ఞానంలో వున్నాను
లలాట లిఖితం అంటాడొకడు
అరచేతి రేఖల్లో అంట ఉందంటాడు
ఇంకొకడు
నేనయోమయంలో ఉన్నాను
నాక్కొంచెం జ్ఞానానివ్వండి
నే అజ్ఞానంలో వున్నాను
న స్త్రీ స్వాతంత్ర్యమర్హతన్నారు
మనువాదులు
నిఖిలాండ బ్రహ్మాండానికి మూలం
ఆది శక్తన్నారు
ఆకాశంలో సగమన్నారు
ముప్పై మూడు శాతం కోటా దగ్గర
ఎవరికివారే యమునా తీరయ్యారు
ఎందుకీ చోద్యం? ఏమిటి రహస్యం?
నాక్కొంచెం జ్ఞానానివ్వండి
నే అజ్ఞానంలో వున్నాను.

- పిల్లా కుమారస్వామి రెడ్డి
8106432949

చీకటి వెలుగులు

వెల్లి విరిసిన కాంతి
అటూ యిటూ గంతులేస్తూంది
అదుపు అడ్డులేని ఆనందంతో
పక్కన కొండలా కూర్చున్న చీకటి
కాంతిని కబళించే యత్నంలో వుంది.
గడ్డగట్టిన చీకటి
పొర్లాడుతూ వుంది
ఎదురులేని సంతోషంతో
పర్వతం పక్కన మాటువేసిన వెలుగు
చీకట్ని చిత్తుజేసే ప్రక్రియలో వుంది!
రాత్రి చీకటికే ఆలవాలం కాదు
కాంతికి కూడ
రెంటినీ వరించిన మనిషి
ఒకేసారి చీకటి వైపుకు
ఒకసారి వెలుగు వైపుకు
ఒకసారి తటస్థంగా నటిస్తున్నాడు!
అవసరమున్నంత వరకే వాడుకో
అనవసరంగా నన్ను కాల్చి
నా బతుకు చీకటి చెయ్యొద్దంటూ
కొవ్వొత్తి బతిమాలుతూంది
మనిషి నిరంకుశుడు గదా
చెట్టుపై సభ చేసిన పక్షులు
వేటగాడి దెబ్బకు ఎటో పారిపోయాయి
ఇప్పుడు చెట్టంతా చీకటి
మునిమాపు వేళ పక్షులు చేరాక
చీకట్లో చెట్టంతా వెలుగులు!
ఎండిన నది దాహం తీర్చక
పగలు చీకట్ని నింపి
గలగలా నీరు పారాక
నది నిండా చీకట్లో వెలుగులు
తెరిచిన ఒక పుస్తకంలో
వెలుగులు ప్రజ్వరిల్లి
మరో పుస్తకంలో
చీకటి గుప్పుమంది
మనిషి కాంతిని కాదని చీకటికి
చీకటిని కాదని కాంతికి పరుగులు
ఎన్నుకున్న వ్యక్తిత్వాలతో
చీకటి వెలుగులు చెట్టాపట్టాలు!
వందేళ్ళ ఎర్రచందనం చెట్టు
కన్నీరు కారుస్తూంది
పేదవాడి వసారాకు ఆసరానో
కళా ఖండమో కానందుకు
దొంగల చేతికి చిక్కి
లక్షాధికారుల్ని
కోటీశ్వరుల్ని చేసినందుకు
మనిషి ఒకసారి బొమ్మ
ఒకసారి బొరుసు
ఎగరేస్తేనే తెలిసేది!

- అడిగోపుల వెంకటరత్నమ్
9848252946



క థ

వదల బొమ్మాళీ

- శింగరాజు శ్రీనివాసకుమార్
9493183609

'ఇంకా టీ.వీ చూస్తునారా...?

బెడ్ రూంలోంచి శ్రీమతి గొంతు ఖంగు మంది. ఉలిక్కిపడి దిక్కులు చూశాను. నేనింకా టీ.వీ చూస్తున్నానా. నా రంగుల ప్రపంచాన్ని ఎవరో డిస్టర్బ్ చేసినట్టుగా ఉలిక్కిపడ్డాను. తెప్పరిల్లి వాల్ క్లాక్ వైపు చూశాను. రాత్రి 11-30 అయింది. నా కళ్ళు అప్రయత్నంగా మళ్ళీ టీవీ మీదకెళ్ళాయి. నవ్వుల టీవీలో కామెడీ సీన్స్ వస్తున్నాయి. టీవీని వదిలి లేవబుద్ధి కావడం లేదు.

ఛానల్ మార్చాను. న్యూస్ ఛానల్‌లో సాయంత్రం న్యూసే బ్రేకింగ్ న్యూస్ అని వేస్తున్నారు. మరో ఛానల్ మార్చాను. "జడల మర్రి" అంటూ ఏదో ఊగుతోంది కంగారు పడి రిమోట్‌కి పని చెప్పాను.

లైంగిక సమస్యలకు ప్రముఖ సెక్సాలజిస్ట్ సమాధానాలిస్తున్నాడు. వీళ్ళు నిజంగా యిలాంటివి ఫోన్‌లో అదీ లక్షల మంది వినేట్లు అడుగుతారా అనిపించింది. సమాధానం తెలిసే అవకాశం లేదని ఆలోచన దాట వేశాను.

మరి కొన్ని ఛానళ్ళు మార్చాను. టీవీ స్క్రీన్ కింద వేసే తేది మారిపోయింది. స్క్రోలింగులో రేపటి కార్యక్రమాలను ఈ రోజు అని వేస్తున్నారు. అంటే టైము 12 దాటింది. టీ.వీ ముందు నుండి లేవాలని అనిపించడం లేదు. మనసు పీకుతున్నా శరీరం అలసిపోయింది. ఇక లాభం లేదని టీ.వీ ఆఫ్ చేసి బెడ్ రూంలోకెళ్ళి మంచమెక్కాను.

అలారం మోతతో మెలకవ వచ్చింది. అలారం అంటే టైము పీసు అనుకునేరు మా ఆవిడ పిల్లలను నిద్ర లేపుతూ ఉంది. వాళ్ళు లేవడం లేదు. రాత్రిళ్ళు పొద్దుపొయ్యే వరకు టీవీ చూడ్డం పొద్దున్నే లేవకపోవడం భయం లేకుండా పోయింది. ఆవిడ హూంకరిస్తుంది. పిల్లలు ముసుగు తీసినట్లు లేరు. శ్రీమతి స్వరం పెరిగింది. ఈ టీవీ డిష్ కనెక్షన్ తీసేస్తే గాని లాభం లేదు. ఎవర్నని ఏం లాభం ఈనే నా మాట వినరు. తూటాలు నా వైపు దూసుకొస్తున్నాయి. ఇంకొంచెం సేపాగితే నన్ను పేల్చేస్తాయి. వెంటనే డిఫెన్స్ చేసుకోవాలి.

దుప్పటి గిరాటేసి పెద్ద పెద్ద అంగలతో పిల్లల బడ్ రూంలోకెళ్ళాను పెద్ద గొంతుతో అరుస్తూ చెరో దెబ్బ వేశాను. పిల్లలు లేచి కూర్చున్నారు. నా వైపు ఒకలాగా చూస్తూ బాత్రూంలో దూరారు. వాళ్ళ చూపుల్లో ప్రశ్నలు నాకు నిదానంగా అర్థం అయ్యాయి. కిక్ సినిమాల్లో బ్రహ్మానందం కొడుకు క్యారెక్టర్లా ఏమీ మాట్లాడకపోయినా నువ్వు టీవీ చూడటం లేదా, మమ్మల్ని లేపావు నీకేం నువ్వు హాయిగా మళ్ళీ నిద్రపోతావు.

ఈ రోజు ఎలాగైనా నిద్రపోకూడదని నిర్ణయించుకుని పేపర్లో తల దూర్చాను. శ్రీమతి ఏం చేస్తూందోనని వెతికాను. వంటింట్లో పాలు కాచే పనిలో ఉంది. ఈ విషయంలో తను పిల్లల దగ్గర సేఫ్. ఎందుకంటే తను లేచిన దగ్గర నుంచి మళ్ళీ పడుకోదు. నాతో బాటు అర్ధరాత్రి వరకు టీవీ చూడదు. మధ్యాహ్నం పూట కొన్ని సీరియళ్ళు మాత్రం క్రమం తప్పకుండా చూస్తుంది. అవి చూడకుండా మాత్రం ఉండలేదు. ఛానల్ మారిస్తే

భద్రకాళీ అయిపోతుంది.

అర్ధగంట ఎపిసోడ్‌లో 5 నిమిషాలు టైటిల్ సాంగ్. 15 నిమిషాలు అడ్వర్టైజ్ మెంట్లు మిగిలిన 10 నిమిషాలలో ప్రతీ ఫ్రేంలో ప్రతి ఒక్కరినీ చూపించి జూం చేసి వైడ్ చేసి గుండ్రంగా తిప్పి తలక్రిందులుగా చేసి బ్లాక్ అండ్ వైట్‌లో కొంచెం సేపు కలర్ లో కొంచెం సేపూ ఫ్లాష్ బ్యాక్ చూపించి ప్రారంభించిన ఏ సీన్ పూర్తికాదు అర్ధాంతరంగా నెక్స్ట్ ఎపిసోడ్లో అంటూ ఆగిపోతుంది.

ఈ సస్పెన్స్ మంత్రమే సీరియల్స్‌ను వందల ఎపిసోడ్‌లుగా నడిపిస్తుంది మరి. సగం ఈ సస్పెన్స్‌తోనే కొందరు టీవీ పిచ్చోళ్ళుగా మారిపోతున్నారేమోనని నాకొక సందేహం కూడా ఉందనుకోండి. అది తీరేది కాదనుకోండి.

ఆ ఏం చెప్తున్నాను.... మా ఆవిడ వంటింట్లో ఉంది. మా పాపను ట్యూషన్‌లలో వదిలి వచ్చేప్పటికి మా వాడు రాత్రి మిగలబెట్టిన హోం వర్క్ చేయడానికి పుస్తకాలు ముందేసుకూర్చున్నాడు. దృష్టి అంతా టీవీ మీదే ఉంది. తప్పులు రాస్తున్నాడు. మధ్య మధ్యలో వంటింట్లో నుండి వచ్చిన వాళ్ళమ్మ తప్పులు రాసినందుకు అరిచి చెరిపేసి మళ్ళీ రాయమని చెప్పి వెళుతుంది. ఎట్టకేలకు కార్టూన్‌లు చూస్తూనే వాడు హోం వర్క్ కలగా పులగంగా పూర్తి చేశాడు.

'స్నానానికి వెళ్ళు'

వాళ్ళమ్మ అరుపు విని టీవీ సౌండు పెంచి రిమోట్ ఎక్కడో దాచిపెట్టి స్నానానికి వెళ్ళాడు. మేమెక్కడ ఛానల్ మారుస్తామోనని వాడు డౌటు. గబ గబ స్నానం చేసి బట్టలు తీసుకుని టీవీ ఎదురుగా వచ్చి నిలబడ్డాడు. టీవీ కి అడ్డంగా కసువు ఊడుస్తున్న వాళ్ళ నాయనమ్మ పక్క నుండి తొంగి తొంగి చూస్తున్నాడు. సరిగ్గా కనపడక పాయేప్పటికి జరుగు నానమ్మా అంటూ కేక పెట్టాడు. టీవీ చూస్తునే యూనిఫాం వేసుకుని రెడీ అవుతున్నాడు. పొద్దున్నే టీవీ పెట్టొద్దంటే వినరు. విసురుగా వచ్చిన శ్రీమతి టీ,వీ ఆఫ్ చేసింది. మా వాడిని కసిరి టిఫెన్ తినిపించడం ప్రారంభించింది.

పాప ట్యూషన్ నుండి వచ్చింది. రాగానే టీవీ పెట్టింది. ఇంకా గంట టైము ఉంది కొంచెం సేపు చూస్తాను అంటూ మ్యూజిక్ ఛానల్ పెట్టింది. మా వాడు ఆమె వైపు దొంగ చూపులు చూస్తునే ఉన్నాడు. 8-30 కి ఆమె అటు స్నానానికి వెళ్ళగానే రిమోట్ దొరకబుచ్చుకుని కార్టూన్ ఛానల్ పెట్టాడు. 9-00 గంటలు అయింది. శ్రీమతి హడావిడి తారా స్థాయికి చేరింది. పాపను టిఫిన్ తినమని కసిరి ప్లేటు అందించింది. టీవీ చూస్తూనే టిఫిన్ కానిచ్చింది. యూనిఫాం వేసుకుంది. మిగిలిన 5 నిమిషాల్లో నాలుగు సార్లు రిమోట్ పిల్లల చేతులు మారాయి. ఛానళ్ళు మారాయి. ఆ హడావిడిలో ఒకరి సాక్స్ ఒకరు వేసుకున్నారు. శ్రీమతి హూంకరింపుతో ఏదో ఆత్మీయ బంధువును వదిలి వెళుతున్నట్లు వెనక్కి చూస్తూ బయటికి నడిచారు. పిల్లలను స్కూల్ ఆటో ఎక్కించి వచ్చి శ్రీమతి నాకు టిఫిన్ పెట్టింది. మళ్ళీ వంటింట్లో దూరి లంచ్ చేసి పనిలో పడింది. నేను ఆఫీసుకు రెడీ అయినాను. టీవీ చూస్తూనే ఆ ధ్యాసలో పడి రీడింగ్ గ్లాసెస్ మర్చిపోయి ఆఫీసుకెళ్ళాను. ఆ పూటంతా మసక మసగ్గా ఫైల్స్ చూసి ఇంటికి వచ్చాను.

సాయంత్రం నేను ఇంటికి వచ్చేప్పటికే శ్రీమతి గొంతు గేటు దగ్గరకు వినిపిస్తూ ఉంది. నన్ను చూసి ఆపింది కానీ ఏదో పిడుగు పడుతుందని గ్రహించి నేరుగా బెడ్ రూంలోకెళ్ళి మఫ్టీలోకి మారాను. టీ ఇస్తావా...? లో గొంతుకలో అడిగాను. సమాధానం లేదు. ఐదు నిమిషాల తర్వాత టీ కప్పుతో వచ్చిన శ్రీమతి మొఖంలో సీరియస్ నెస్ తాండవించింది. టీ అందుకుని గబగబా తాగాను. ఏమయ్యింది నా ప్రశ్న పూర్తి కాలేదు. నా ముందు రెండు పేపర్లు



విసిరి కొట్టింది. అవి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టులు కళ్ళజోడు పెట్టుకుని చూశాను.

పాప 70 నుండి 50 శాతానికి బాబు 95 నుండి 85 శాతానికి వచ్చేశారు. శ్రీమతి గొంతు ఖంగుమంది. ఆ దరిద్రపు టీవీ కనెక్షన్ తీసేయించరు. చూడండి మార్కులు ఎలా తగ్గి పోయినాయో అసలు వాళ్ళెప్పుడు చదువుతున్నారు. ఇంటికి రాగానే టీవీ, టీవీ, టీ,వీ గయ్యిమంది.

నేను కొద్దిసేపు మౌనంగా వుండిపోయాను. అవును పిల్లల ఏకాగ్రత దెబ్బతింటూంది. కానీ బ్రేకింగ్ న్యూస్, యాక్షన్, ఫ్యాషన్ షో, కామెడీ సీన్స్‌కి అలవాటు పడ్డ మనసు కొంచెం సేపు గొనిగింది. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఒక నిర్ణయానికి వచ్చాను. శ్రీమతి కూడా సీరియల్స్ త్యాగం చెయ్యడానికి ఒప్పుకుంది. డిష్ కనెక్షన్ తీసివెయ్యడానికి నిర్ణయించుకున్నాను.

ఈ మాట వినగానే మీరు సరే నాకెట్లా పొద్దు పోతుంది. అనేసి విసవిసా లోపలికెళ్ళిపోయింది మా అమ్మ.

ఆమె కూడా సీరియళ్ళ వీర ఫాలోయరే. అయినా సరే తీసెయ్యించాలి అని గట్టి నిర్ణయం తీసుకున్నాం. 10 సార్లు ఫోన్‌లు చెయ్యగా త్వరలో కనెక్షన్ తీసేస్తామని డిష్ వాళ్ళు చెప్పారు.

ఆ రోజు సాయంత్రం కొద్దిగా ఆలస్యంగా ఇంటికి వచ్చాను. ఇళ్లంతా నిశ్శబ్దంగా వుంది. టీ,వీ మోగడం లేదు. మా అమ్మ బెడ్ రూంలో ముడుచుకుని పడుకోనుంది. శ్రీమతి వంటింట్లో ఏదో చిరు తిండి చేస్తోంది. కాళ్ళు కడుక్కుని ఎప్పట్లా ట,వీ ఆన్ చేశాను. బ్లూ స్క్రీన్ వచ్చింది. అంటే డిష్ కనెక్షన్ తీసేశారు. ఒళ్ళంతా నీరసం ఆవహించింది. టీవీ స్క్రీన్ ఏ భావము లేని స్థిత ప్రజ్ఞుడిలా మౌనంగా ఉంది. అలవాటుగా కొంచెం సేపు ఛానళ్ళు మార్చాను. మనసులో ఏదో వెలితి. ఆత్మీయులెవరో తప్పిపోయినట్లు జీవితంలో ఏదో కోల్పోయినట్లు ఒంట్లో సత్తువ లాగేసినట్లు ఫీలయ్యాను. మొఖంలో భావాలు కనపడకుండా జాగ్రత్తపడ్డాను.

టీవీ ఉండే ప్రదేశం బావురమంటోంది. ఆఖండ జ్యోతి ఆరిపోయినట్లు ఓ జీవ ధార ఎండిపోయినట్లు భావనలు మనసును తొలుస్తున్నాయి. సి.డి ప్లేయర్లో నువ్వు నాకు నచ్చావు సినిమా పెట్టాను. కొంచెం సేపటికి బోర్ కొట్టింది. అదేంటో టీవీలో ఎన్నిసార్లు వేసినా చూడబుద్ధౌతుంది. అడ్వర్టైజిమెంట్ల కింద నడిచే స్క్రోలింగులు, ఆ మూల రేపటి సినిమా లేకుండా టీ,వీ చూడబుద్ధెయ్యలేదు. ఉప్పులేని పప్పులా చప్పగా వుందనిపించి ఆఫ్ చేశాను.

భోజనానికి కూర్చున్నాను. యథాలాపంగా టీవీ చూశాను. ష్ప....అదే సీను, .'ఎండిన జీవధారా' ఆరిన ' ఆఖండ జ్యోతి! కంచెం వైపు చూసి అన్నం తినడం అలవాటు లేదు. టీవీ ప్రోగ్రాంలు నంజుకు తినడం అలవాటు కదా...!! తిన్నంతసేపూ ఏదో వెలితి వెంటాడింది. నడక నేర్చుకున్న పిల్లాడిలా తడబడుతూ భోజనం ముగించాను. టీ.సీగా రిటైరై కుదుపు లేనిదే ఏ పని చేయలేని బ్రహ్మానందంలా వుంది నా సరిస్థితి. ఇంట్లోకి బయటికి వెళ్తున్నపుడు చూపు టీవీ వైపు వెళ్తూనే ఉంది, నిరాశగా వెనక్కి వస్తోంది.

రెండు రోజులు గడిచాయి. ఇంట్లో ఇంతకు ముందంత సందడి లేదు. హాల్లో ఎవ్వరూ కనబడటం లేదు. షో వదిలేసిన సినిమా హాల్లా డ్రాయింగు రూం బావురమంటోంది. రోజులు చప్పగా గడుస్తున్నాయి.

మా అమ్మ మాట్లాడటం మానేసింది. పిల్లలు నిర్వేదంగా వాళ్ళ పనులు వాళ్ళు చేసుకుంటున్నారు. వీలయినప్పుడల్లా మా వైపు దోషుల్ని చూసినట్టు చూస్తున్నారు. ఎవ్వరితో ఎవరూ పెద్దగా మాట్లాడుకోవడం లేదు. నవ్వులు కేరింతలు పొట్లం కట్టి బయటకు విసిరేసినట్టు స్తబ్దుగా సాగుతున్నాయి రోజులు.

టీవీ కనెక్షన్ ఉన్నప్పుడు వేస్ట్ చేశారనుకున్న టైమును పిల్లలు చదువుకేమీ కేటాయించడం లేదు. మా వాడు ఇతర పిల్లలతో ఆడుకుంటూ గడిపేస్తున్నాడు. ఏమీ తోచని పాప నిద్రతో గడిపేస్తూ వుంది. మా అమ్మ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటుందనుకుంటే ఛాన్స్ దొరికితే తిట్ల పురాణం విప్పేట్లుంది.

అందరి మొఖాల్లో జీవితం భారంగా వెళ్ళదీస్తున్న ఫీలింగ్. ఏదో తెలియని హ్యాంగోవర్ నవ్వులు తుళ్ళింతలు లేవు.

నాలుగో రోజు నేను త్వరగా ఇంటికి వచ్చాను. ఇంట్లో ఎవ్వరూ కనపడలేదు. శ్రీమతి పెరటి గోడ దగ్గర వెనకింటి పిన్ని గారితో మాట్లాడుతూ వుంది. ఈ ఇంటికొచ్చిన రెండేళ్ళలో ఇంత ఇదిగా ఆమెతో మాట్లాడ్డం నేను తొలిసారి చూశాను.

నన్ను చూసి మధ్యలోనే మాటలాపి వచ్చిన శ్రీమతిని అడిగాను పిల్లలేరని" వాడు క్రికెట్ చూడ్డానికి ఫ్రెండ్స్ ఇంటికి వెళ్ళాడు. పాప నోట్స్ తెచ్చుకోవడానికి వాళ్ళ ఫ్రెండ్స్ ఇంటికి వెళ్ళింది. నిజానికి ఆ వంకతో ఆమె టీవీ చూడ్డానికి వెళు ళ్ళంటుందని నా నమ్మకం.

అమ్మ కోసం చూస్తే ఆమె లేదు. నా కుటుంబ సభ్యులు ఇలా కాందశీకుల్లా చెల్లా చెదురై పోయారన్నమాట. అంటే మా ఇంట్లో టీవీ కనెక్షన్ లేని విషయం ఆ కుటుంబాల్లో అందరికీ తెలిసిపోయ్యింటుంది. నా గురించి ఏమనుకుంటున్నారో...!!!

నువ్వేంటి పిన్నిగారితో అంత సేపు మాట్లాడావ్..? ఏమన్నా విశేషాలున్నాయా అన్నాను. ఏమీ లేదండి ఆ పిప్పింటాకు పెళ్లి బొట్టు, రాళ్ల పల్లకీ సీరియళ్ళు మంచి సస్పెన్స్‌లో ఉన్నాయి గదా ఏమైందోనని అడిగి వస్తున్నాను. ఏవేవి ఎంత వరకు వచ్చాయో చెప్పడానికి పూనుకుంది శ్రీమతి.

ఊ... చెయ్యి అడ్డంగా పెట్టి బెడ్ రూంలో దూరి మంచానికి అడ్డంగా పడుకుని ఆలోచించసాగాను.

ఇందాక ఆఫీసులో జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది. రాష్ట్ర మంత్రి ఒకరు చెప్పులేసుకుని తిరుమలలో తిరిగారట. చూశావా అన్నాడు కొలీగ్.

చూళ్ళేదు అన్నాను.

కానీ ఊహించాను. చెప్పుల చుట్టూ ఓ ఎర్ర లైను కాళ్ళు చెప్పులలోకి వెళుతుంటాయి వస్తుంటాయి. చూపించిందే చూపిస్తారు. కింద స్క్రోలింగులో అదే వస్తుంది. బ్రేకింగ్ న్యూస్ లో అదే వస్తుంది.

స్టూడియో నుండి యాంకర్ అడుగుతుంటాడు. 'ఆ మల్లిక్ అసలు ఈ విధంగా పవిత్ర స్థలాల్లో చెప్పులు వేసుకోవడం ఎంత వరకు సబబు. అది నాకేం తెలుసు అన్నట్టు మొఖం పెట్టి లైవ్ కాబట్టి సర్దుకుని' ఆ గీతా ఈ విధంగా చేయడం సరిగాదు. ఏదో కల్పించుకుని మాట్లాడతారు.

ఇలాంటి ప్రొగ్రాములు చూసి చూసి యాంకర్లు ఏం మాట్లాడతారో లైవ్‌లో కరస్పాండెంట్ ఏమి చేస్తారో ఊహించవచ్చు.

ఈ న్యూస్ నేను మిస్సయ్యాను. డిష్ కనెక్షన్ లేదు కదా. ఆ విషయమే చెప్పాను కొలీగ్‌కి. అతను నా వైపు ఎలా చూశాడంటే టీవీ కనెక్షన్ లేదా.. నేనేదో ప్రపంచపు కమ్యూనికేషన్ రంగం నుండి చాలా దూరం అయినట్లు టెక్నాలజీ ఉపయోగించుకోలేని వెర్రి వెంగళప్పలా ఆ చూపులు నన్ను తడిమాయి.

నాలో కూడా ఏదో వెలితి వెంటాడుతూనే ఉంది. ఇక లాభం లేదనుకుని శ్రీమతిని పిలిచి అమ్మను పిల్లలను పిలవమన్నాను.

అందరం మాట్లాడుకుని ఓ నిర్ణయానికి వచ్చాం. టీ,వీ కి ఒక టైం టేబుల్ తయారు చేసుకున్నాం. టీవీ చూడాలి కానీ అది దేనికి అడ్డు కాకుడదు.

పిల్లలు కూడా దీనికి ఒప్పుకున్నారు. లేకపోతే టీవీ కనెక్షన్ వుండదేమోనన్న భయం వాళ్ళలో కనిపించింది. టీవీ లేని ఈ వారం రోజులు ఒక కౌన్సిలింగు లాగా పనిచేశాయి.

వారం తర్వాత....

మా ఇంట్లో టీవీ మోగింది. మా అమ్మ నాతో మాట్లాడింది. పిల్లల ముఖాల్లో వెలుగు కనబడుతూ వుంది.

వదల బొమ్మాళీ అంటూ టీవీ ప్రొగ్రాంలు విసురుతోంది.

✦



శనగల సూప్

కావాల్సిన పదార్థాలు

వెల్లుల్లి రెబ్బలు - 6

పసుపు -1 టీ స్పూన్

జీలకర్ర -1 టేబుల్ స్పూన్

గుడ్లు పెద్దవి - 2

నిమ్మరసం - 1/4 కప్పు

కారం - చిటికెడు

పొదీనా తరుగు - 2 టేబుల్ స్పూన్లు

తయారుచేసే విధానం

ముందుగా ఒక ప్యాన్‌లో శనగలు, వెల్లుల్లి తరుగు, పసుపు వేసి బాగా ఉడకబెట్టాలి. ఒక బౌల్‌లో నిమ్మ రసం, గుడ్డు సొన తీసుకుని బాగా కలుపుకోవాలి. శనగలు ఉడకబెట్టే నీటిలో నుండి రెండు కప్పుల నీరు తీసుకుని గుడ్డు మిశ్రమంలో పోసి నిమ్మరసం, గుడ్డు సొన బాగా కలిసేలా మరోసారి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఉడుకుతున్న శనగల మిశ్రమంలో వేసి చిన్న మంటపై 15 నిమిషాలు కాగనివ్వాలి. ఇప్పుడు కొద్దిగా కారం, ఉప్పును కూడా వేసి కలుపుకోవాలి. ఇక సర్వింగ్ బౌల్స్‌లోకి సూప్‌ని తీసుకుని పొదీనా తరుగుతో గార్నిష్ చేసి అతిథులకు అందించండి.

క్యారెట్ అల్లం సూప్



కావాల్సిన పదార్థాలు

ధనియాలు- 1టీ స్పూన్

ఆవాలు - 1/2 టీ స్పూన్

కూర పొడి - 1/2 టీ స్పూన్

అల్లం తరుగు - 1 టేబుల్ స్పూన్

ఉల్లి తరుగు - 2 టేబుల్ స్పూన్‌లు

క్యారెట్ తరుగు- 4 కప్పులు

నిమ్మకాయ పీల్ - చిన్న ముక్క

వేరుశనగ నూనె- 3 టేబుల్ స్పూన్లు

ఉడకబెట్టిన చికెన్ రసం - 5 కప్పులు

తాజా నిమ్మ రసం- 2 టేబుల్ స్పూన్లు

పెరుగు - 2 టేబుల్ స్పూన్లు

తయారుచేసే విధానం

ముందుగా ధనియాలు, ఆవాలను పొడిచేసి పక్కన పెట్టుకోవాలి. ఒక గిన్నెలో నూనె వేసి కాగనివ్వాలి. అందులో ఆవాల పొడి, ధనియాల పొడి, కూర పొడి వేసి ఒక నిమిషం వేగనివ్వాలి. తర్వాత అల్లం కూడా వేసి కొద్దిగా వేగిన తర్వాత ఉల్లి తరుగు, క్యారెట్ తరుగు, నిమ్మకాయ పీల్, చికెన్ రసం వేసి ఉడకనివ్వాలి. చిన్న మంటపై కూర ముక్కలన్నీ ఉడికించాలి. ఈ మిశ్రమం చల్లారాక నీటిని ఒక బౌల్‌లోకి తీసుకుని ఉడికించిన పదార్థాలన్నిటిని మెత్తగా మిక్సీలో బ్లెండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని తిరిగి భౌల్‌లో ఉంచిన నీటిలో వేసి కలపాలి. తర్వాత ఉడికించిన చికెన్ రసం, నిమ్మరసం, ఉప్పు, కారం చల్లి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కొద్దిగా వేడి చేసి సర్వింగ్ బౌల్స్‌లో పోసి అతిధులకందించండి.

బీట్‌రూట్ సూప్

కావాల్సిన పదార్థాలు

క్రీమ్ - 200 మి.లీ.

నిమ్మ రసం- 2 టేబుల్ స్పూన్లు

ఉల్లి తరుగు- 1/2 కప్పు

వెన్న - సరిపడినంత

బీట్‌రూట్ తరుగు- 2 కప్పులు

దాల్చిన చెక్క చిన్నది -1

ఐస్ క్యూబ్‌లు- 4

తయారుచేసే విధానం

ముందుగా బీట్‌రూట్‌ని చిన్న ముక్కలుగా తరిగి ఉడకబెట్టాలి. తర్వాత ఒక ప్యాన్ తీసుకుని వేడెక్కాక కొద్దిగా వెన్న తీసుకుని అందులో ఉల్లితరుగు వేసి వేయించాలి. ఇప్పుడు మిక్సీ జార్ తీసుకుని అందులో ఉడకబెట్టిన బీట్‌రూట్ ముక్కలు, క్రీమ్, నిమ్మ రసం, వేయించిన ఉల్లి తరుగు వేసి మెత్తగా ప్యూరీలా అయ్యే వరకు బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని మీ టేస్ట్‌ని బట్టి చల్లని లేదా గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకోవచ్చు.





నీడలు గుర్తించండి

ఇక్కడ నీళ్లలో ఉండే కొన్ని జంతువులు, వాటి నీడలున్నాయి. బొమ్మల ఆధారంగా ఏ నీడ ఎవరిదో గుర్తించి జతచేయండి.



రంగులు అద్దండి

భిన్నమైనదేది

ఇక్కడున్న రోబోల్లో ఒకటి భిన్నంగా ఉంది. అదెక్కడుందో కనిపెట్టండి.



నేర్చుకుందాం

ఈ వారం ఆర్టిస్ట్ అంకుల్ గుర్రం బొమ్మ ఎలా వేయాలో ఇక్కడ ఇచ్చారు. మీరూ జాగ్రత్తగా ప్రయత్నించండి.





గుర్తించండి

పిల్లలూ! వేసవిలో బీచ్ దగ్గర గడపడమంటే మీకు భలే ఇష్టం కదూ. అందుకే మీ కోసం బీచ్‌కు సంబంధించిన కొన్ని వస్తువులతోపాటు, నీటిలోకి వెళ్లడానికి ఉపయోగించే రకరకాల సాధనాల పేర్లను ఇక్కడుంచాం! పైనున్న అక్షరాల్లో అవెక్కడున్నాయో గుర్తించి పెన్నుతో మార్క్ చేయండి.

D	R	N	E	A	M	E	S	M	L	S	B	T	B	E
R	R	T	A	H	B	A	E	L	S	U	I	I	U	N
S	S	A	C	C	I	U	E	R	E	R	K	U	E	E
N	E	X	U	L	I	H	C	L	Z	F	I	S	B	G
L	B	S	B	G	S	L	T	S	S	B	N	G	S	H
B	A	O	S	A	E	S	E	A	I	O	I	N	C	I
M	A	C	E	A	A	F	N	P	J	A	Z	I	K	Y
T	J	S	I	C	L	D	I	W	G	R	C	H	L	G
L	N	W	D	P	A	G	V	L	Q	D	Z	T	A	V
X	L	N	T	L	O	W	N	P	V	P	R	A	W	N
G	A	U	S	X	I	R	W	U	H	V	X	B	D	T
S	K	L	G	F	M	L	T	X	S	H	E	V	R	M
N	O	I	T	A	C	A	V	W	A	V	E	S	A	N
P	C	D	N	S	E	B	T	P	Y	X	W	S	O	J
Q	B	D	C	G	R	S	Z	W	L	B	D	R	B	L

Bathing Suit
Boardwalk
Lifeguard

Pelican
Sailboat
Sandals
Sand Castle

Scuba
Seashell
Sunglasses

Surfboard
Tropical
Vacation
Waves

అతికిద్దాం

చింటూకి ఈ మధ్య అల్లరి మరీ ఎక్కువైపోయింది. ఏనుగు బొమ్మను కత్తిరించి అతికించకుండా వెళ్లిపోయాడు. ఇక్కడిచ్చిన బొమ్మ ఆధారంగా మీరు దాన్ని జాగ్రత్తగా అతికించేయండి.



పిరమిడ్ గిఫ్ట్ ప్యాకింగ్



పిల్లలూ! మీ ఫ్రెండ్ పుట్టిన రోజు పార్టీకి వెళ్లేప్పుడు గిఫ్ట్‌తోపాటు రకరకాల చాక్లెట్స్‌ని ఇస్తుంటారు. అయితే వాటిని ప్యాక్ చేసేప్పుడు మాత్రం నానా తంటాలు పడుతుంటారు. ఈసారి నుండి గిఫ్ట్ ప్యాకింగ్ కోసం అస్సలు శ్రమ పడకండి. ఎందుకంటే మీ కోసం పిరమిడ్ ఆకారంలో చిన్నగా అందంగా ఉండే గిఫ్ట్ కవర్‌ని మన ఇంట్లో దొరికే వస్తువులతో ఎలా చేసుకోవాలో మేం నేర్పిస్తాం. జాగ్రత్తగా నేర్చుకోండే!

కావాల్సిన వస్తువులు

కన్‌స్ట్రక్షన్ పేపర్-1, లేస్ లేదా రిబ్బన్ - 1, స్కేల్, కత్తెర, పంచింగ్ మెషీన్

తయారుచేసే విధానం

ముందుగా మీకు నచ్చిన రంగు కన్‌స్ట్రక్షన్ పేపర్ తీసుకుని దాన్ని పైబొమ్మలో చూపించిన విధంగా పువ్వు రెక్కల ఆకారాన్ని, వాటిపై త్రికోణాన్ని, మధ్య భాగంలో చతురస్రాన్ని గీసి సిద్ధం చేసుకోవాలి. ఇప్పుడు కత్తెర తీసుకుని జాగ్రత్తగా రెక్కల ఆకారంలో ఉన్న అంచుల్ని కత్తిరించాలి. తర్వాత మధ్యలో గీసిన త్రికోణం వచ్చేలా రెక్కల భాగాన్ని మడవాలి. ఇలా నాలుగు వైపులా చేసి ఒక్కో త్రికోణం పైభాగంలో ఒక రంధ్రాన్ని చేయాలి. రెండు పక్కపక్క త్రికోణాలను ఎంచుకుని వాటి పైభాగంలో ఏర్పరిచిన రంధ్రాల నుండి రిబ్బన్/దారాన్ని గుచ్చాలి. వాటి ఎదురుగా ఉన్న త్రికోణాల పైభాగంలో ఉన్న రంధ్రాల్లోంచి దారం/రిబ్బన్‌ని బైటికి తీయాలి. ఇప్పుడు మీ ఫ్రెండ్స్‌కు ఇవ్వాలనుకున్న చిన్న చిన్న బొమ్మలు లేదా చాక్లెట్లను వాటి మధ్యలో పెట్టి బయటకు తెచ్చిన దారం/రిబ్బన్ చివర్లను గట్టిగా లాగి అందంగా ముడేయండి. అంతే అందమైన గిఫ్ట్ ప్యాక్ రెడీ!

పదవికాసం - 17

కూర్పు: టి.డి. ప్రసాద్

1	2	3			4	5			6
7				8				9	
10			11				12		
		13				14			
15	16				17				18
19				20				21	
22			23				24		
		25				26			
	27				28		29		30
31						32		33	

ఆధారాలు

అడ్డం

1. ప్రేమే.. కారంతో.. (4)
4. బెదురు, భయం (3)
7. ద్రవించు (3)
8. బంగారం (3)
9. ఆగమనం (2)
10. వర్ణం, కాంతి (2)
11. సేన (3)
12. ఇది తన్నడ మంటే పైకి పోవడమే (3)
13. నక్షత్రాలు, సినీ నటులు (3)
14. స్టార్ క్రికెటర్ కోహ్లి ముందు పేరు (3)
15. ప్రపంచంలో అతి పెద్ద నది (4)
17. రామ్‌చరణ్, కాజల్, అమలాపాల్, వి.వి. వినాయక్ కాంబినేషన్లో 2013లో వచ్చిన సినిమా (3)
19. పులుపుగా (3)
20. మిల్క్ బ్యూటీ అని పేరున్న హీరోయిన్ (3)
21. ఇటీవల వచ్చి వెళ్లిన తుపాను (2)
22. గారూ తిరగబడ్డారు (2)
23. నీరు (3)
24. గొప్పదనం, మహత్యం (3)
25. గొప్పవారు, ఉన్నతులు (3)
26. విజయానికి బరిలో దిగిన సీపీఎం యోధుడు మొదట్లో (1)
27. విన్నపము, విజ్ఞప్తి (3)
28. ఆయన్నే జయం వరించింది నాలుగులో (1)
29. ముఖ్యమంత్రిగా ఆయనే అయ్యారు ఏడులో (1)
31. తమిళనాడుకు చెందిన నాట్యం (5)
32. అడ్డం 26,28,29 కలిపితే కేరళ సీఎం పినరయి---- (1)
33. ఈ వైద్య అర్హత పరీక్షను ఏడాది పాటు దేశవ్యాప్తంగా నిలిపేశారు (2)

నిలువు

1. మొసలి (3)
2. చాటు (3)
3. ఉడుకు, పెద్దబాన (2)
4. పాట, గీతం (3)
5. కొంగ (2)
6. తనఖా, కుదువ (3)
8. యువతులు (3)
9. భూమి నుంచి ఆకాశంలోకి పొగలు చిమ్ముతూ దూసుకు పోయేది (3)
11. ఫ్యాక్టరీలో పెద్దగా మోగే కూత (3)
12. ఒబామా ముందు పేరు (3)
13. కొత్తగా (3)
14. ఆస్ట్రియా దేశ రాజధాని (3)
15. అపూర్వం (4)
16. తిన్నగా, మందంగా (3)
17. పేరు (3)
18. లోయ, కోన (3)
20. శిరస్సులు (3)
21. ఈ కార్తెలో ఎండలకు రోళ్లు బద్దలవుతాయట (3)
23. ఇది నావిజను 5,6,4,3 (4)
25. ఘనత - గొప్పదనం (3)
27. యంత్రం (2)
30. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (2)

సుడోకు

4	8	7	2			9		
5	2	3	4		1		8	
	1		8	7	3			
2	3				6			8
			3		7			
7			1				5	6
			6	1	8		4	
	6		9		2	7	1	3
		5			4	8	6	2

గతవారం జవాబులు

2	9	1	3	5	6	8	7	4
8	3	4	7	9	1	5	2	6
6	7	5	8	4	2	9	1	3
3	8	7	9	6	4	2	5	1
4	1	6	5	2	8	3	9	7
9	5	2	1	7	3	4	6	8
1	2	8	6	3	5	7	4	9
5	6	9	4	8	7	1	3	2
7	4	3	2	1	9	6	8	5

1 భ	త్రం		2 హా	సం		3 అ	హం		4 కు
త్ర		5 సా	యి		6 వ్య	ర్థం		7 వా	మి
	8 క	రు		9 బో	ధ		10 కో	మ	లి
11 పొ	లం		12 ఊ	రు		13 కం	క	న	
య్యి		14 క	డ		15 నా	చు			16 ప్ర
	17 చె	ప్పు		18 స	మం		19 మ	త్తు	
20 బో	ట్లు		21 గ్నం	భ		22 ఉ	ట్టి		23 త్యే
గ్గ		24 డు	ల		25 చె	త్త		26 క	
	27 పో	టా		28 హో		29 రం	30 డే		31 తే
32 గు	రి	వెం	ద		33 దా		34 గుం	త	లు







పవన శిల్పాలు

కదలిక లేని దృశ్య లోకంలో అస్సలు ఊపిరి తీసుకోలేడు ఆంథోనీ హోయె. అమెరికాలోని ఉటాకు చెందిన ఈ పవన శిల్పికి గాలి తగిలిన స్పర్శ కన్నా గాలి కదిలిన దృశ్యమే హాయినిస్తుంది. అందుకే ఆయన శిల్పాలు గాలికి ప్రాణం పోసుకుంటాయి. శిల్పమంటే స్తంభించింది కాదు. శిల్పమంటే కదలికల్లో ఆకృతిని పొందేది.. అంటాడు హోయె. ఆయన పవన శిల్పాల సూత్రమిదే. గాలి తాకిడితో కదలాడే లోహపు భాగాల అమరికలు ఒక్కో కదలికకు ఒక్కో ఆకృతిని సంతరించుకుంటూ విస్మయపరుస్తాయి. ఒక్కోటి 725 కేజీల బరువుండే ఈ స్టెయిన్‌లెస్ స్టీల్ శిల్పాలు తొలుత 3డిలో కంప్యూటర్‌లో సృష్టించి ఆ తర్వాత వాటిని లోహ శిల్పాలుగా ఫ్యాబ్రికేట్ చేస్తాడు. డి-ఆక్టో, ఇన్ క్లౌడ్ లైట్, స్విచ్‌బ్యాక్, నెప్ట్యూన్స్ నగ్గెట్ ఇలా ప్రత్యేకమైన పేర్లుండే ఇవి ఒకసారి లోహపు పూలుగా విరబూస్తే మరోసారి ఏలియన్ స్పేస్‌షిప్‌ను తలపిస్తాయి.





చెరిగిన సరిహద్దులు

అమెరికా-కెనడా


స్లొవేకియా-ఆస్ట్రియా- హంగేరీ

జర్మనీ-నెదర్లాండ్స్-బెల్జియం

రెండు దేశాల మధ్య సరిహద్దులనగానే మనకు ముళ్ల కంచెలు, సాయుధ బలగాలు, అంతెత్తు గేట్ వేలు గుర్తుకొస్తాయి. కానీ కొన్ని బోర్డర్లు మాత్రం అలా ఉండవు. ఓ పిక్నిక్ స్పాట్‌లా, ఓ పర్యాటక కేంద్రంలా ఉంటాయి. మరికొన్నిటిపై ఇళ్లు కట్టుంటాయి. పడక గదికి, వంట గదికి మధ్య నుంచి వెళ్లే వాటిపై సరదాగా లైన్ పెయింట్ వేసుకుంటారు ఇంటోళ్లు. అమెరికా మెక్సికో బోర్డర్ మీదుగా వాలీబాల్ ఆడుకునే చోట్లున్నాయి. నెదర్‌ల్యాండ్, బెల్జియం సరిహద్దు బార్లే పట్టణం మధ్యగా వెళుతుంది. ఓ రెస్టారెంట్ కుర్చీల పక్కనే లైన్ వెళుతుంది. నార్వే, స్వీడెన్ బోర్డర్ లైన్ మీదుగా స్నోమొబైల్‌తో సరదాగా దూసుకుపోతుంటారు. ఇలా అసలు సరిహద్దనే విషయాన్నే గుర్తుచేయనివివే.

అర్జెంటీనా-చిలీ


వాటికన్- ఇటలీ

నెదర్లాండ్స్- బెల్జియం


అమెరికా- మెక్సికో

నార్వే- స్వీడెన్

Check List

Book Number	KNSR02B123	**Date**	03/09/22
Front Cover	yes	**Back Cover**	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mouni	**Cutting By**	Mouni
Scanned By	Shameera	**Pages**	29